25.4.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:17 ఎడిషన్ రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

# సమీక్ష

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**He Wants to Sell his** big house hold property situated near Kakupalli on the Nellore - Muthukur Road. Any one (brokers too) interested may personally contact:

**Mr. Ravuru Subba Reddy**
Ravuruvari Kandirga, Near Kakupalli,
Muthukur Road. Phone: 34831

*చంద్రబాబు పరుగు అందుకోలేక...*

# కాంగ్రెస్ చతికిల బడిపోయింది!

రాను రాను రాష్ట్ర రాజకీయం ఏక పక్ష వ్యవహారంగా మారిపోతూంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఒక ప్రబల రాజకీయ శక్తిగా ఎదుగుతుంటే - తతిమా పార్టీలు, నేతలు కొడిగట్టిన దీపాల వలె అంతరించి, తెర మరుగై పోతున్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎప్పుడూ లేదు ఈ విచిత్ర పరిస్థితి.

ఢిల్లీలో రాజకీయ కల్లోలాలు చంద్రబాబు నాయుడు అదృష్టం కొద్దీ వచ్చినట్లున్నాయి; ఆయన రాజకీయ ప్రాభవానికి బలవర్ధక టానిక్‌వలె పనిచేశాయవి; నిన్నమొన్నటి వరకు చంద్రబాబు నాయుడు తనుగా తన అసెంబ్లీ స్థానంలో నైతం గెలువలేని సాధారణ రాజకీయవాది; మామ చాటు అల్లుడు! ఈ రోజు ఆయన దేశ రాజకీయాలను మలుపు త్రిప్పగల కింగ్‌మేకర్! ఎంతలో ఎంత మార్పు? ఆయన కుండేది కేవలం 17 మంది ఎమ్పీలు; మొత్తం పార్లమెంట్‌లో అది కేవలం మూడు శాతంతో సమానం. సాధారణ పరిస్థితులలో అయితే ఆ బలం కల్గిన పార్టీ ఢిల్లీ పెద్దల దృష్టిలో చిల్లరమల్లర పార్టీ క్రింద లెక్క. కాని ఇప్పుడు దానినేత ఢిల్లీ పెద్దలందరికీ పెద్ద. ఆశ్చర్యకరమైన ఈ పరిణామానికి సమకాలీన దేశ రాజకీయ పోకడలు ఒక



*రాజకీయ పరమపద సోపాన పటంలో అన్నీ నిచ్చెనలే!*

కారణమైతే - వాటిని తన కనుగుణంగా మలచుకోగల్గిన చంద్రబాబు చాణక్యం అనలు కారణం. ఐకె గుజ్రాల్ పదవీ స్వీకారం తర్వాత ఆయన ప్రతిష్ట మరీ పెరిగిపోయింది; స్థాయి పెరిగి పోయింది; భజన పరుల సంఖ్య కూడా పెరిగి పోయింది; ప్రజల దృష్టిలో విలువా పెరిగి పోయింది. ఆయన్ను అంతగా పెంచడం కోసమే సీతారాం కేసరికి దేవగౌడను దించాలనే పాడు సంకల్పం కల్గినట్లుంది. గౌడను దించి, గుజ్రాల్‌ను ఎక్కించి కేసరి సాధించిదేమీ లేదు; పైగా కాంగ్రెస్ వాదులను బహూన్స్‌గా చులకన చేసేశారు. మొదట భీకరంగా ప్రకటనలు చేసి, చివరికొచ్చే సరికి యునైటెడ్ ఫ్రంట్ బెదిరింపులకు బోర్లాపడి పోవడంతో కాంగ్రెస్ పరిహాస ప్రాయమై పోయింది.

దాని ప్రభావం రాష్ట్రంపై పడడం సహజం. ఈ రోజుకీ రోజు పరిస్థితి చూస్తే ఆంధ్రలో కాంగ్రెస్ మృత ప్రాయం క్రిందే లెక్క. చేవచచ్చి, చేష్టలుడిగి, చతికిల బడిపోయి వున్నారు కాంగ్రెస్ నేతలంతా! ఒక్కరిలోనూ ఉత్సాహం లేదు; ఎవ్వరిలోనూ కదలిక లేదు. చంద్రబాబు పరుగు అందుకోవడం ఎవరికీ చేత కావడం లేదు. ముఖ్యమంత్రిగా ఆయన ఒక ప్రక్క వరుసబెట్టి ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకొంటూ కూడా ప్రబల మంచి ప్రశంసలందు కొంటుంటే - ఆ నిర్ణయాల పట్ల ప్రజలను చైతన్యం చేసి, రాజకీయ ఉద్యమాలు నిర్మించడానికి ఏ కాంగ్రెస్ వాదీ ముందుకు రావడం లేదు. విద్యుత్ ఛార్జీల పెంపు, విద్యుత్ కోత; పన్నుల హెచ్చింపు, సబ్సిడీ బియ్యం కత్తిరింపు, మద్యపాన నిషేధం సడలింపు వంటి చర్యలన్నీ తెలుగు దేశం ప్రభుత్వం పట్ల ప్రజలలో అశాంతిని, ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. సిఎంఐవై, బాలికల సంరక్షణ వంటి పథకాలన్నీ నీరుకారి పోవడం ప్రజలను అసంతృప్తికి గురిచేస్తున్నది. చంద్రబాబు ఎన్నికల సమయంలో చేసిన ప్రతి వాగ్దానాన్నీ వమ్ము చేసి, తమను వంచించాడన్న భావం ప్రబలంగా వుంది.

కాని ఆ అయిష్టతను, అశాంతిని వ్యవస్థీకృతం చేసే ప్రయత్నం కాంగ్రెస్‌లో ఏ కోశానా కన్పడడం లేదు. అధికారంలో వున్నప్పుడు మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పెత్తనం చెలాయించి, కోట్లు కోట్లు కూడబెట్టుకొన్న పెద్దలందరూ ప్రతి పక్షం పాత్ర నిర్వహణ తమ బాధ్యత కాదన్నట్లు గమ్మునుండి పోతున్నారు. పిసిసి చూస్తే - మరీ అనాథ. అధ్యక్షుడు మల్లికార్జున్ ఎప్పుడూ జనంలో తిరిగిన వారు కాదు. ఆయన ఢిల్లీ వదలి రాడు. ఏ విషయంలోనూ ప్రతిస్పందన వుండదు. కనీసం పత్రికా ప్రకటనలు చేసే ఓపిక కూడా లేదాయనకు.

నేతలే ఇంత నీరసపడిపోతే కార్యకర్తలకు ఉత్సాహం ఎక్కడి నుంచి వస్తుంది? ఫలితంగా చంద్రబాబు రాష్ట్రంలో ఎదురులేని నాయకుడై పోయాడు. సిపిఎం, సిపిఐ వంటి పార్టీలు ఆయనకు మిత్రపక్షమే కాబట్టి పేచీయే లేదు. తను ఆడింది ఆట, పాడింది పాటగా చలామణి చేసుకోగల్గుతున్నాడు. స్వంత పార్టీలోనూ ఆయనకు ఎదురు లేదు. ఢిల్లీలో కింగ్‌మేకర్‌గా కీర్తన లందుకొని వచ్చిన తమ ముఖ్యమంత్రిని పొటిలు పడి పొగడడం తప్ప - ప్రశ్నించే సాహసం ఏ మంత్రికీ, తెలుగు నాయకుడికీ లేదు.

**Dr. C.V. RAMAN JUNIOR COLLEGE**

FOR A True ACADEMIC ENVIRONMENT (Recognised by Govt. of A.P.)

Saraswathi Nagar, Nellore-3. Ph: 28977.

## జూనియర్ ఇంటర్ స్పెషల్ బ్యాచ్ అడ్మిషన్ నోటిఫికేషన్ (MPC & BPC TM & EM)

ఎంసెట్ నూతన విధానము మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు అయిన వెంటనే కాలవ్యవధి లేకుండా 'ఎంసెట్' పరీక్షను నిర్వహించవలెనన్న ప్రభుత్వ నిర్ణయాలను దృష్టిలో వుంచుకొని 10వ తరగతి పరీక్షలైన వెంటనే "ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్"ను ప్రారంభిస్తున్నాము.
విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన యీ సమయాన్ని వేసవి సెలవులతో వృధా చేయకుండా ఫండుటకు మామూలు కన్నా ముందుగానే యీ ప్రోగ్రామ్ ప్రారంభించదలచాము.
దీనివలన రెగ్యులర్ ఇంటర్మీడియట్ సిలబస్‌తో పాటు 'ఎంసెట్ శిక్షణ' కూడా పొందవచ్చును (ఎంసెట్ శిక్షణకు ప్రత్యేక ఫీజు చెల్లించనక్కర లేదు)

ప్రత్యేక తరగతులు

1. రెగ్యులర్ ఇంటర్మీడియట్ మరియు ఎంసెట్ సంబంధిత 'రోజువారీ' పరీక్షల నిర్వహణ.
2. 15 రోజులకొకసారి 'ప్రోగ్రెస్', మూడు నెలలకొకసారి 'క్యుములేటివ్ రిపోర్ట్'లను అందచేయుట.
3. రోజువారీ పరీక్షల సమాధాన పత్రములను సరియైన సమయంలో దిద్ది, విద్యార్థులు చేసిన తప్పులను వారితో చర్చించుట.
4. సంవత్సరం ప్రారంభం నుండి రెగ్యులర్ పద్ధతిలో ప్రాక్టికల్స్ నిర్వహించుట.
5. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కళాశాల, చక్కని సంబంధాన్ని కల్గివుండుట.
6. క్రమశిక్షణను పాటింపజేయుట.
7. అంకితభావం గల అధ్యాపకులు, విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో వుండుట.
8. కంప్యూటరైజ్డ్ మెటీరియల్ ఇవ్వబడును.

జూనియర్ ఇంటర్ స్పెషల్ బ్యాచ్ ప్రారంభ తేదీ:- 28.04.97
ఉదయం: 10 గంటలకు

జిల్లాలోని దాదాపు అన్ని 'డే కళాశాలలు' మా యొక్క బోధనాసరళి మరియు నిర్వహణా విధమును అనుసరించుటయే మా ప్రతిభకు నిదర్శనము.

ఇతర వివరములకు నేరుగా ఆఫీసునందు సంప్రదించగలరు.

ROOPA ADS, Ph:323485

# రిలయన్స్ లాభాలు లెక్కల మాయాజాలమేనా?

రిలయన్స్ కంపెనీ ప్రకటించిన కొత్త ఆర్థిక సంవత్సరం ఫలితాలు కార్పొరేట్ రంగాన్ని ఆశ్చర్య పరిచాయి. 1360 కోట్ల పన్నుకు ముందు లాభం చూపించారు వారు. పాలియస్టర్ ధరలు తగడం, మినిమం ఆల్టర్‌నేటివ్ ట్యాక్స్ గట్టవలసి రావడం వల్ల విరుటి కంపెనీ లాభాలు తగ్గవలసింది పోయి, పెరగడం మార్కెట్‌ను విస్మయ పరచింది. కంపెనీ ఆడిటర్లు చాలా తెలివిగా లెక్కల మాయా జాలం సృష్టించి, ఈ ఫలితాలు ప్రకటించారనడం నిజం. అందువల్లనే అంత తికమకగా వున్నాయవి.

వారు చూపించిన 1368 కోట్ల లాభానికి 12.9 శాతం మ్యాట్ పన్ను - 176 కోట్లా 47 లక్షలౌతుంది. కానీ ఫలితాలలో ఈ పన్నుకు కేవలం 45 కోట్లు కేటాయించారు. వెనుకబడిన ప్రాంతంలో పరిశ్రమ పెట్టినందువల్ల వచ్చే రాయితీలు, కొత్త బడ్జెట్‌లో చిదంబరం ఇచ్చిన పన్ను మినహాయింపులు లెక్కిస్తే మ్యాట్ పన్ను 45 కోట్లు సరిపోతుందని చెప్పారు కంపెనీ ప్రతినిధులు. కాని చిదంబరం మినహాయింపులేవీ ఈ ఏడాదికి వర్తించవు. ఇటువంటి ప్రశ్నలు చాలానే వున్నాయి. అయితే 65 శాతం డివిడెండ్ ప్రకటించి షేర్ హోల్డర్స్‌ను సంతృప్తి పరిచారు. రిలయన్స్ ఈక్విటి 458 కోట్లు. ఈ డివిడెండ్ చెల్లింపుకు 300 కోట్లు ఖర్చు అవుతుంది. కంపెనీ రిజర్వ్‌లో 8 వేల కోట్లు మిగులు నిధులు వున్నాయి. డివిడెండ్‌తో పాటు బోనస్ షేర్లు కూడా ఇచ్చి వుంటే అందరూ సంతోషించే వారు.

అకౌంట్ల కంప్యూటరీకరణ వల్ల ప్రధాన కంపెనీలన్నీ తమ మార్చి అంతం ఆర్థిక ఫలితాలను త్వరితగతిన ప్రకటించ గల్గుతున్నాయి. ఈ నెలాఖరు లోపు చాలా కంపెనీలు ఫలితాలు ప్రకటిస్తాయని అంచనా. ఆ ఫలితాలు చూసి ఆ తర్వాత షేర్ మార్కెట్‌లోకి ప్రవేశించడం సగటు ఇన్వెస్టర్‌కి క్షేమకరం.

ఈ ఏడాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నికర లాభాలు బాగా పెరిగే అవకాశం వుంది. అది 1300 కోట్ల వరకు వుండవచ్చు. సిమెంట్ కంపెనీలలో ఎసిసి లాభాలు తగ్గి; గుజరాత్ అంబుజా, చెట్టినాడ్ సిమెంట్ కంపెనీల లాభాలు పెరిగే అవకాశం వుంది. ఎసిసి ప్రాఫిట్ మార్జిన్ 40 శాతం వరకు తగ్గవచ్చు.

ఆటోమొబైల్ కంపెనీలలో టెల్కో 630 కోట్లు, మహేంద్ర 190 కోట్లు లాభం ఆర్జించే అవకాశం వుంది. టిస్కో లాభాలలో పెద్దగా మార్పు వుండదు. ఎల్‌అండ్‌టి 400 కోట్ల వరకు లాభం ఆర్జిస్తుందని అంచనా. ఐటిసి లాభం 320 కోట్ల వరకు వుంటుంది. హిందూస్తాన్ లివర్ లాభం 20 శాతం పెరిగి 500 కోట్లకు చేరుకోవచ్చు.

ఈ వారంలో అమ్మడగిన షేర్లివి (బ్రాకెట్లలోనివి అమ్మకానికి తగిన ధరలు)

రిలయన్స్ (305), ఐసిఐసిఐ (145), టిస్కో (185), ఎసిసి (1450), రిలయన్స్ క్యాపిటల్ (58), టాటా (95).

కొవరగిన షేర్లలో ఎల్‌అండ్‌టి (రు.225ల దగ్గర) ప్రథమమైనది. ఎస్‌బిఐ (300 నుంచి 302), సత్యం కంప్యూటర్స్ (65), ఓరియంటల్ బ్యాంకు (76), ఫెడరల్ బ్యాంకు (90), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు (56), గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు (36) కొనదగిన షేర్లు.

షేర్ కొనుగోలు పైవారం అనుకూలమైనది. మే 5 నుంచి 10 తేది ప్రాంతంలో షేర్లను జాగ్రత్తగా పరిశీలించండి!

## షేర్‌కాలం

డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

## బడ్జెట్‌లో మార్పు వుండదు

కేంద్రంలో ప్రభుత్వం మారినప్పటికీ చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పెద్ద మార్పు లుండవు. చిదంబరం తిరిగి ఆర్థిక మంత్రి కావడం ఖాయం. పారిశ్రామిక వేత్తలు బిఎంపి నేత ముపనార్‌పై వత్తిడి తెచ్చి దీన్ని సాధిస్తారు.

కొరవ 11 పేజీలో

# భాగస్తుల పేచీ డ్రామాతో సభ్యుల నెత్తిన కుచ్చుల టోపీ!

కమర్షియల్ అగ్రో ప్రొడక్ట్స్ (క్యాప్స్) పేరిట జనం నుంచి కోట్ల రూపాయలు దండిన గొర్రెల వ్యాపారులు జనాన్ని నిజంగానే గొర్రెలుగా మార్చే పథకం అమలు చేస్తున్నారు. భాగస్తుల మధ్య పేచీలు సాకుగా చూపి, దొంగలు దొంగలు వూళ్లు పంచుకున్నట్లు గొర్రెల సొమ్ము గుటకాయ స్వాహా చేస్తున్నారు. ఎంతో తెలివిగా, ఒక ప్రణాళిక ప్రకారం జరుగు తున్నది మోసం!

గొర్రెల పెంపకం ద్వారా 3 వేలు కడితే 20 ఏళ్లలో లక్ష ఆదాయం వస్తుందని, ఏటా రాబడి వుంటుందని మాయమాటలు చెప్పి 42 వేల మంది దగ్గర 12 కోట్లా 60 లక్షలు దండింది ఈ కంపెనీ! ఒక్క సంవత్సరం మాత్రం చెప్పిన ప్రకారం ఒక్కొక్కరికి రూ.600ల లెక్కన చెల్లించారు. తర్వాత రూ.900లు చెల్లించాలి; ఇప్పటి వరకు ఆ వూసే ఎత్తడం లేదు. మూడో సంవత్సరానికి రూ.1200లు ఇవ్వాలి; దాని సంగతి అనుకునే వారు లేరు. ఈ లోగా భాగస్వాముల మధ్య గొడవలు వచ్చాయి. కంపెనీ ఛైర్మన్ జకీర్, ఎండి రామభూషణం ఒక వర్గం; సిపిఎం కౌన్సిలర్ ఉన్నం బసవయ్య తదితరులు మరొక వర్గం. ఇద్దరూ చెరొక ప్రక్కచేరి, ఒకరి నొకరు నిందించు కొంటూ, పత్రికల కెక్కుతూ, ఘర్షణలకు దిగుతూ, పోలీస్ కేసులు పెట్టుకొంటూ కాలక్షేపం చేస్తున్నారు.

రామభూషణం వర్గం బసవయ్య వర్గంపై నిందలతో ఒక నివేదిక ప్రచురించింది. బసవయ్య తదితర

> కమర్షియల్ అగ్రో ప్రొడక్ట్స్ కంపెనీ చెప్పే కథలేవీ నమ్మశక్యంగా లేవు; నయవంచనకు పాల్పడుతున్న వీరు క్షమార్హులు కారు!

భాగస్వాములు, ఏజంట్లు కలిసి 3 కోట్ల 82 లక్షల వరకు లెక్కలు చూపకుండా కంపెనీ డబ్బు వాడారన్నది ఈ నివేదిక సారాంశం. అందులో – బెంగుళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమని చెప్పి బసనయ్య ద్వారా పీసా గ్రూప్ సంస్థలు చెక్కుల రూపంలో తీసుకొన్న సొమ్ము 95 లక్షలు; భూమి కొనుగోలు కని ఎన్‌వి మూర్తి అనే భాగస్వామి తీసుకొన్న కోటి 82 లక్షలు; గొర్రెలు కొని తెస్తానని చెప్పి బసవయ్య తీసుకొన్న 85 లక్షలు కలిసి వున్నాయట.

బసవయ్య తన హామీతో బెంగుళూరులో కంపెనీ తరపున రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామని చెప్పి తమను మోసం చేశాడని; గొర్రెలు కొనడంలోనూ దగా చేశాడని; వారందరూ కలిసి కంపెనీ సొమ్ముతో తమ స్వంత ఆస్తులు, వ్యాపారాలు పెంచుకున్నారని ఈ నివేదికలో ఆరోపించారు.

ఈ నివేదికలో విరిచిన జమాఖర్చులు విచిత్రంగా వున్నాయి. ఇపుటి వరకు వీరు ఏజంట్ల కమీషన్, డివిడెండ్, ప్రచారం, బీమాలు, బాడుగలు, ప్రయాణ ఖర్చులు, కన్సల్టెన్సీ ఫీజులు, ఫిక్సెడ్ డిపాజిట్లు కలిపి 696 లక్షలు ఖర్చు పెట్టారట; ట్రాక్టర్లు వగైరాలకు 40 లక్షలు, కట్టడాలకు 25 లక్షలు, గొర్రెలకు 20 లక్షలు, ఇతరత్రా 5లక్షలు ఖర్చు పెట్టారు. 1800 ఎకరాల భూమి కొన్నారు. అయితే దాని అసలు విలువ దాచిపెట్టి; ఇప్పటి మార్కెట్ విలువ ఎకరా 20 వేలు కాబట్టి, 3 కోట్ల 60 లక్షల విలువైన భూమి తమ దగ్గరుందని పేర్కొన్నారు.

కొరవ 11 పేజీలో


G.O.I M.O.C

DEPARTMENT OF TELECOMMUNICATIONS
NELLORE TELECOM DISTRICT
(PROVIDING VITAL INFRASTRUCTURE FOR NATION BUILDING)

Nellore Telecom District is happy to announce the commissioning of 9000 Lines Electronic Exchange at Tikkana Bhavan, Nellore and 3000 Lines RSU at Military Colony Nellore on 26-4-1997 at 10am. All the existing telephone numbers starting with 2 & 3 are being transferred to the new Electronic Exchange due to Technical reasons. All the existing telephone numbers will be prefixed with 3 and individual intimations were already despatched to the Subscribers regarding change of numbers. Thus the new numbers will have 6 (six) digit numbering scheme as follows:

| OLD NO | NEW NO |
|---|---|
| 2XXXX | 32XXXX |
| 31XXX | 331XXX |

*XXX, XXXX = Subscriber Number.

For example : 25555 will be changed to 325555 ; 31212 will be changed to 331212. STD PTs with group 33400 to 33499 will be changed to 330400 to 330499 and similarly, 33500 to 33559 will be changed to 330500 to 330559. For example STD PT NO. 33400 will be changed to 330400 & STD PT NO. 33500 will be changed to 330500. However the ollowing Local/CCB/MARR PT numbers are changed as follows.

| OLD TEL-NO | NEW TEL-NO | OLD TEL-NO | NEW TEL-NO | OLD TEL-NO | NEW TEL-NO |
|---|---|---|---|---|---|
| 23001 | 330001 | 23038 | 330038 | 26567 | 330053 |
| 23004 | 330004 | 23039 | 330039 | 27230 | 330054 |
| 23009 | 330009 | 23041 | 330041 | 27284 | 330055 |
| 23010 | 330010 | 26820 | 330100 | 27348 | 330056 |
| 23011 | 330011 | 28140 | 330101 | 27494 | 330057 |
| 23015 | 330015 | 28260 | 330102 | 27830 | 330058 |
| 23024 | 330024 | 29810 | 330103 | 28519 | 330059 |
| 23026 | 330026 | 29820 | 330104 | 28685 | 330060 |
| 23029 | 330029 | 29830 | 330105 | 28904 | 330061 |
| 23030 | 330030 | 29840 | 330106 | 28943 | 330062 |
| 23034 | 330034 | 29850 | 330107 | 29854 | 330063 |
| 23035 | 330035 | 29860 | 330108 | 29865 | 330064 |
| 23036 | 330036 | 29910 | 330109 | 31621 | 330065 |
| 23037 | 330037 | 29930 | 330110 | 31731 | 330066 |
| 31733 | 330067 | 29940 | 330111 | 24121 | 330480 |
| 31730 | 330068 | 33560 | 330112 | 24198 | 330481 |
| 23003 | 330003 | 33561 | 330113 | 24389 | 330482 |
| 23005 | 330005 | 33562 | 330114 | 24657 | 330483 |
| 23006 | 330006 | 33563 | 330115 | 25122 | 330485 |
| 23007 | 330007 | 33564 | 330116 | 25352 | 330486 |
| 23008 | 330008 | 33565 | 330117 | 25401 | 330487 |
| 23013 | 330013 | 33566 | 330118 | 25563 | 330488 |
| 23014 | 330014 | 33567 | 330119 | 25673 | 330489 |
| 23016 | 330016 | 33568 | 330120 | 25704 | 330490 |
| 23017 | 330017 | 33569 | 330121 | 31396 | 330491 |
| 23018 | 330018 | 33570 | 330122 | 31735 | 330492 |
| 23019 | 330019 | 22163 | 330045 | 31847 | 330493 |
| 23021 | 330021 | 22170 | 330046 | 31623 | 330494 |
| 23022 | 330022 | 22197 | 330047 | 31325 | 330495 |
| 23023 | 330023 | 23059 | 330048 | 31066 | 330496 |
| 23025 | 330025 | 25824 | 330049 | 31899 | 330497 |
| 23027 | 330027 | 25907 | 330050 | 31986 | 330498 |
| 23028 | 330028 | 25996 | 330051 | | |
| 23032 | 330032 | 26094 | 330052 | | |

ISD facility is being barred to all the STD subscribers. Subscribers requiring ISD facility may apply in writing to SDE (Commercial), O/o Telecom District Manager, Opp. Leela Mahal, Nellore.

All STD subscribers are requested to note that the STD facility is open and will be available to their telephone on commissioning of the Electronic Exchange. In order to use Dynamic Lock facility, they are requested to program as given below : For registering password please dial 123 followed by 4 digit password twice and wait for the acceptance tone : For ex: 123 xxxx xxxx, where xxxx is the password which can be chosen by the subscriber using the digits 0 to 9.

Please dial 124 xxxx 0 (for allowing all types of calls)
124 xxxx 1 (for allowing only locall & special services and for barring STD & ISD)
124 xxxx 2 (for allowing only local & other calls are barred)
124 xxxx 3 (for allowing local, Special services & STD calls and for barring ISD calls)
124 xxxx 4 (all types of calls are barred)

Procedure for Change of Password :
Please dial 123 xxxx (old password) yyyy (new password) and wait for acceptance tone. Now the new password is yyyy.

For Trunk Booking please diall 180 ; For Trunk Enquiry 181 ; For making complaints please dial 198 and for Directory Enquiry 197.

Telephone Nos. 322201, 322202 and 322203 can also be contacted for registering complaints in case of any difficulty.

In case of difficulty in Dynamic STD Locking, please contact Telephone Nos. 320000 & 330000 for demonstration. For announcement regarding procedure for dynamic lock facility in English, please dail 195 and for Telugu version please dial 196.

TELECOM DISTRICT MANAGER
NELLORE - 524 050.

OUR MISSION :: BETTER COMMUNICATION

# ఆదిలోనే హంసపాదు

ఎట్లయితేనేమి, ఎన్నిపాట్లు పడితేనేమి - కేంద్రంలో మరొకసారి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. నూతన ప్రధానిగా శ్రీ ఇందర్ కుమార్ గుజ్రాల్ ప్రమాణం స్వీకరించారు. ఈ డ్రామా ట్రూప్‌లో ఆయనకొక్కడికే కొత్త మేకప్; తతిమావన్నీ పాత ముఖాలే - వాటికి రంగులూ పాతవే.

గుజ్రాల్ భారతదేశ ప్రధాని కావడం అత్యంతాశ్చర్యకర పరిణామం. రాజకీయాలకు పాత కాపే అయినప్పటికీ - జనం నుంచి వచ్చిన నేత కారాయన. తన మేధాసంపత్తితో, వివాద రహిత వ్యక్తిత్వంతో ఇందిరాగాంధీ దృష్టిని ఆకర్షించి కేంద్రమంత్రిగా ఎదిగిన వారాయన. పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన గుజ్రాల్ ఏ ప్రాంతీయ ఉన్మాదమూ అంటని నిజమైన జాతీయవాది. ఢిల్లీ ఆయన కార్యస్థానం. భారతదేశ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలపై సమగ్ర అవగాహన కల్గిన మేధావి. రష్యా రాయబారిగా ఐదేళ్లు పనిచేసి, విదేశాంగ విధానంలోని మెళుకువలను బాగా ఆకళింపు చేసుకొన్నారు. అవినీతి, అశ్రిత పక్షపాతం వంటి మచ్చలేవీ లేని స్వచ్ఛమైన ప్రజాజీవితం ఆయనది. ప్రాంతీయోన్మాది, అవినీతి చరిత్రుడు, పదవికోసం ఎవరితోనైనా రాజీపడే వ్యక్తిత్వహీనుడు; దేశ సంస్కృతీ సాంప్రదాయాలు, చరిత్రలే కాక భౌగోళిక స్వరూపం పట్ల సైతం కనీస పరిజ్ఞానంలేని - దేవగౌడ వంటి అధమ స్థాయి నేత స్థానంలో గుజ్రాల్ ప్రధాని కావడం హర్షణీయం.

అయితే ఆయన్ను పని చేయనిస్తారా, ఈ ప్రభుత్వం నిలుస్తుందా అన్నవి సమాధానాలు దొరకని చిక్కు ప్రశ్నలు. ఆదిలోనే హంసపాదు అన్నట్లు ప్రభుత్వ ఏర్పాటు సమయంలోనే యునైటెడ్ ఫ్రంట్ లుకలుకలు బయట పడ్డాయి. తమిళ మానిల కాంగ్రెస్ నేత మూపనార్ అలిగి, తన పార్టీని ప్రభుత్వానికి దూరంగా పెట్టేశారు. తనను ప్రధాని కాకుండా చేయడానికి కరుణానిధి వంటి వారు అడ్డం పడి, తన వ్యక్తిత్వాన్ని కించ పరిచారన్నది ఆయన కినుక. యునైటెడ్ ఫ్రంట్‌లో టిఎంసి చాలా కీలకమైన పార్టీ. బీహార్ జనతాదళ్‌లో లల్లూ ప్రసాద్ యాదవ్‌కి - డిపి యాదవ్‌కి పేచీ వచ్చింది. దేవగౌడ క్యాబినెట్‌లో పనిచేసిన మంత్రులందరికీ పదవులిచ్చి, ఒక్క యాదవ్‌ను మాత్రం మినహాయించారు. తన కుమారుడ్ని మంత్రిగా నియమించడానికి దేవగౌడ ఇష్టపడలేదు. తన పదవి వూడబెరకడం పట్ల ఆయనలో కసి, కోపం ఇంకా అణగారలేదు. ప్రభుత్వం ఏర్పాటు సమయంలోనే ఇన్ని అశుభాలు జరగడం గుజ్రాల్ మనుగడను సందేహంలో పెడుతున్నాయి. ఎన్నికలు జరిగితే గెలవలేమన్న భయం ఒక్కటే ఈ నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ప్రాతిపదిక అనడం నిజం. ఇటు కాంగ్రెస్‌కు, అటు యునైటెడ్ ఫ్రంట్‌లోని అన్ని పార్టీలకు ఆ భయం వుంది. అందువల్లే ఇష్టం వున్నా, లేకున్నా రాజీపడి, సర్దుకపోయి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారు నాయకులు.

కాని ఈ ప్రభుత్వ మనుగడ ప్రధానంగా కాంగ్రెస్‌పై ఆధారపడి వుంది. ఆ కాంగ్రెస్ పార్టీ సీతారాం కేసరి వంటి చంచల స్వభావి చిత్తంపై ఆధారపడి వుంది. అదే పెద్ద ప్రమాదం. కేసరికి సిద్ధాంత రాద్ధాంతాలేవీ తెలియవు; దేశ హితం అవసరం లేదు; హుందాతనం, స్థాయి కల్గిన నాయకుడు కాదు; తన పదవీ అవకాశం, తన స్వార్థం ఒక్కటే ఆయనకు తెలిసిన సూత్రాలు. దేవగౌడ ప్రభుత్వాన్ని పడగొట్టింది ఆ వ్యక్తిగత అహంభావంతోనే; ఇప్పుడదే చపల చిత్తం, అహంకారం గుజ్రాల్‌కు తలనొప్పి తెచ్చి పెడుతున్నాయి. ప్రధాని కార్యాలయంలో కార్యదర్శుల నియామకం విషయంలోనూ చికాకు సృష్టిస్తున్నాడు కేసరి. ఆయన గిల్లి కజ్జాలు పెట్టుకొంటుంటే - ఆత్మాభిమానం చంపుకొని అడుగులకు మడుగు లొత్తాల్సి గుజ్రాల్. అది ఎంత వరకు సాధ్యమో, ఎన్ని రోజులు సాధ్యమో జోస్యం చెప్పడం ఎవరి తరమూ కాదు.

ఏది ఏమైనా ఇంత సువిశాల దేశ ప్రభుత్వం తుమ్మితే వూడే ముక్కుపలె వుండడం; ఒకరిద్దరు మరుగుజ్జా నేతల చిత్తానుసారం పరిపాలన సడపవలసి రావడం విచారకరం. తన మేధా సంపత్తితో, నిష్కల్మష మానసంతో ఈ చికాకులన్నీ తప్పించుకొని, కనీసం ఒక ఏడాదైనా గుజ్రాల్ పరిపాలన చేయగల్గితే - ప్రజలు సంతోషిస్తారు. నిత్యం కలహాలు, అస్థిరత్వం తప్పని పరిస్థితి వస్తే - ఎన్నికలే శ్రేయస్కరం. దేవగౌడను దించి తాను గద్దెనెక్కాలని కలలు కన్న సీతారం కేసరి పొగరు అణచిపారేశారు యునైటెడ్ ఫ్రంట్ నాయకులు. కానీ ఈ ప్రయత్నంలో కాంగ్రెస్ పరివాస ప్రాయమైంది. ఇప్పటికైనా కేసరి బుద్ధిగా ప్రవర్తిస్తే కాంగ్రెస్‌కు భవిష్యత్ లేకుంటే శాశ్వతంగా ప్రజలకు దూరమై పోతుంది.

జమీన్‌రైతు

25.4.47

పేజీలు:6 వెల:0-1-6

### ఆత్మకూరు తాలూకా క్షామం!

ఆత్మకూరు తాలూకాలో కరువు పరిస్థితి దినదినానికి విషమిస్తున్నది. ఈ నెల 8,9 తేదులలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మహానంద, జిల్లా రైతు కాంగ్రెసధ్యక్షులు ఎసి సుబ్బారెడ్డి గారలు తాలూకాలోని కరువు ప్రాంతమంతా పర్యటించారు. వారి పర్యటనలోని విశేషాలివి.

### పంటనష్టం

అతివృష్టి వల్ల వేసిన జొన్న మొదలగు మెట్ట పైర్లు విత్తనాలకు గూడా లేకుండా చెడిపోయింది. వరి అన్ని చెరువుల క్రింద బాగా పండినా వర్షాధిక్యం వల్ల అర్ధ పంటే పండింది.

### చెరువుల దుస్థితి

పొంగూరు గ్రామానికి రెండు చెరువులు ఒకటి 10 సంవత్సరాల క్రితం తెగింది. ఇప్పటి వరకు రిపేర్లు లేపండు వల్ల 70 ఎకరాల ఆయకట్టయినా 20 ఎకరాల కంటే ఎక్కువ పండడం లేదు. ఆ చెరువు క్రింద వెంగమపల్లి, చిరువెళ్ల చెరువులు తెగినందున 120 ఎకరాలు పూర్తిగా బీడుగా వున్నది. ఈ ప్రాంతంలో 10,12 గ్రామాలు మెట్టమీద ఆధారపడినవి గాన తిండికి గింజలు లేక ప్రజలు కటకట లాడుతున్నారు.

### పశువులకు జబ్బులు

ఈ ఇబ్బందులన్నీ ఇలా ఉంటే గాలికుంటు పశువులను పట్టి పీడిస్తుంది. ఇంత పశుకోటి నష్ట పడుతుంటే వెటర్నరీ సహాయం సున్న. వున్న ఆ ఒక్క డాక్టరుని కర్నూలుకు మార్చిందట గవర్నమెంటు. ఇప్పటిదాకా వేరే డాక్టరు రాలేదు.

### అధికార్ల బాధ

కరువు బాధైనా పడవచ్చుగాని, అధికార్ల బాధ పడలేకున్నారు ప్రజలు. రెండు నెలల

**50 ఏళ్ళ క్రితం ఈ వారం**

నుండి డిపోలకు బియ్యం సప్లయ్ లేదు. ప్రతివారిని రెండు, మూడు మాసాల భత్యం వుంచుకొని మిగతా ధాన్యాన్నంతా ఇవ్వమని ప్రభుత్వాధికార్లు బాధిస్తున్నారు.

### ధాన్యం ధరలు

ధాన్యాలకు ధరలు చాలా తక్కువగా ఉన్నాయి. నెల్లూరులో మిల్లు వాళ్లు పుట్టి 154 రూపాయలకు కొంటుంటే; ఇక్కడ 136-12-0 మాత్రమే ఎప్పుడు అది పల ధరకన్నా పడ్డ ధర ఎక్కువై వుండగా, ఈ యేడు 25% పడ్డ ధర తగ్గించాయి.

కొరవ 10 పేజీలో

# నిరంకుశత్వం వీడితే చంద్రబాబు పదవి పదిలం!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులోని విశిష్ట నాయకత్వ లక్షణాలు ప్రధాన మంత్రిగా ఐకె గుజ్రాల్ ఎంపిక సమయంలో మరొకసారి లోకానికి వెల్లడయ్యాయి. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడంలో తెరవెనుక సూత్రధారి చంద్రబాబే. ఎన్టీఆర్ జనాకర్షణ ముందు, బాబు దీక్షాదక్షతలు ఆ రోజుల్లో వెలికిరాలేదు. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక, రాష్ట్రం ఎన్నో సంక్షోభాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. వీటన్నింటికీ పరిష్కార మార్గాలు చూపే దిశలో రోజుకు 16 గంటలు కష్టపడుతున్నారాయన. కేంద్రంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సంక్షోభంలో పడి, చొరవ తీసుకొనే నాయకుడు లేని సంకట పరిస్థితులలో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు చేసిన కృషిని జాతీయ నాయకులందరూ ప్రశంసించారు. ప్రధాని పదవి తనను కోరి వరించినా రాష్ట్రహితం కోసం తిరస్కరించిన నాయకుడు చంద్రబాబు. విశిష్ట రాజకీయ పరిజ్ఞానమున్న చంద్రబాబును భవిష్యత్తులో ఎన్నో పదవులు కోరి వరిస్తా యనడంలో సందేహం లేదు. అయితే రాష్ట్ర పరిపాలనను ఆయన ప్రజాహిత ధోరణిలో నడపాలి. ప్రజలు మౌనంగా ఉన్నారని నిరంకుశ నిర్ణయాలను వారి నెత్తిన రుద్ద కూడదు. ఆలోచించి అడుగులు వేస్తూ పదికాలాల పాటు పదవిలో వుండాలి.

అల్లూరు రామిశెట్టి బాబురావు

### గవర్నర్‌గారు ఇలా ఎందుకు చేశారో?

గాంధేయవాదిగా రాష్ట్ర గవర్నర్

**జనవాణి**

శ్రీ కృష్ణకాంత్‌కు ఎనలేని పేరు ప్రఖ్యాతులున్నాయి. యంగ్‌టర్క్‌గా దేశ రాజకీయాల్లో ఆయన పోషించిన పాత్ర మరువరానిది. కాని మద్య నిషేధం రద్దు బిల్లుపై గవర్నర్ సంతకం చేసిన తీరు ఆయన అభిమానులను బాధపెట్టింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం అసెంబ్లీ ఆమోదించిన బిల్లును తిరస్కరించే స్వేచ్ఛ గవర్నర్‌కు లేనిమాట నిజమే కావచ్చు. కాని కొన్నిరోజులు సంతకం పెట్టకుండా ఆపే స్వేచ్ఛ మాత్రం వుంది. అదీగాక మద్యం నిషేధించాక రాష్ట్రంలో జరిగిన పలు సభల్లో గవర్నర్ హోదాలో కృష్ణకాంత్‌గారు పాల్గొని, ఈ ఉద్యమాన్ని ఒక సాంఘిక సంస్కరణోద్యమంగా అభివర్ణించారు. అంటే ఉద్యమానికి నేరుగానే మద్దతు తెలిపారని అర్థం. కాని ఈ బిల్లుపై సంతకం పెట్టిన తీరు గవర్నర్‌గారి అపూర్వ వ్యక్తిత్వానికి మచ్చ తెచ్చిపెట్టింది. గతవారం 'జమీన్‌రైతు' సణుగుడు శీర్షికలో పేర్కొన్నట్లుగా బిల్లుపై చేవ్రాలుకు బదులు రాజీనామా

కొరవ 10 పేజీలో


## జెనరేటర్లు కావలెను

150 KVA నుండి 250 KVA కెపాసిటి గల మంచి రన్నింగ్ కండీషన్ డిజెల్ జనరేటర్లు కావలెను. సంప్రదించండి

ఫోన్ నెం. 31541, 24018, 23978

# ఈ ప్రపంచమే దేముడిదైతే తిరుపతిలో కానుకలివ్వాలా?

శ్రీ రామకృష్ణ పరమహంస జయంత్యుత్సవం 18 తేది నెల్లూరు టౌన్‌హాల్‌లో పౌరికంగా జరిగింది. రామకృష్ణ మిషన్ చెంగల్పట్టు శాఖ కార్యదర్శి స్వామి విరూపాక్షనంద జ్యోతి వెలిగించి, ప్రసంగించారు. అద్భుతమైన ప్రసంగం అది. ఒక గంటకుపైగా ఆయన సరళమైన ఇంగ్లీషులో మాట్లాడుతుంటే - సభలోని జనం మంత్ర ముగ్ధులై విన్నారు. దేవుడు, మతం, ధర్మం వంటి అంశాలపై నూతన నిర్వచనాలు ఆవిష్కరింప జేశారాయన.

మతం అంటే వ్యక్తిత్వ సౌశీల్యం(క్యారక్టర్); దురాశ, వ్యామోహం వదిలేయడమే వ్యక్తిత్వ సౌశీల్యం; ధర్మం అంటే పరహితం మాత్రమే; పరుల హితం కోరని ఏ ధర్మమైనా అధమాధమం; మానవ హృదయంలో దేవాలయం చూడగల్గిన వాడే నిజమైన భక్తుడు; దరిద్ర నారాయణుల సేవకంటే మించిన కానుక భగవంతుడికి మరేదీ వుండదు; ఈ విశ్వమంతా ఆయనదే అయినప్పుడు భగవంతుడికి వేరే కానుకలు, సంపదలు ఎందుకు? తిరుపతికి వెళ్లి దేవుడికి డబ్బు రూపంలో ముడుపులు చెల్లించడం భక్తికాదు; అది భగవంతుడి సేవ కాదు.

## రామకృష్ణ జయంతిలో ఆధ్యాత్మికతకు కొత్త నిర్వచనం

మన పొరుగున వుండే పేదవాడి ఆకలి తీర్చ గలగడమే నిజమైన భగవత్ సేవ. తిరుపతి వెంకన్న తనకు లక్షలిచ్చే వారికంటే, పేదవాడిని ఆదుకొనే తన భక్తులనే అమితంగా ప్రేమిస్తాడు.

మన సమాజం అవినీతితో కుళ్లిపోయింది. యువతరం సైతం ఆ వ్యామోహంతో అణగారి పోతూంది. వ్యక్తిత్వ సౌశీల్య రాహిత్యమే దీనికి కారణం. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా డబ్బు లివ్వనిదే పని జరగదు. యువతరం నుంచి ఈ అపలక్షణాన్ని తొలగించి, వ్యక్తిత్వ సౌశీల్యం పెంపొందించడమే నిజమైన మత ఉద్ధరణ. అందుకు అందరం కలిసి పూనుకొందాం - అని పిలుపిచ్చారాయన. ఒక ఆధ్యాత్మిక వేత్తవలెకాక, తాత్త్వికుడి వలె మాట్లాడారాయన

ఈ సభను రామకృష్ణ సేవా సమితి నెల్లూరు శాఖ అధ్యక్షుడు, పినాకిని బెవరేజస్ సంస్థ అధిపతి శ్రీ బోడా చిదంబరం అధ్యక్షించారు; విఆర్ కాలేజి మాజీ ప్రిన్సిపల్ శ్రీ తూములూరు శివకామ సుందరం మాట్లాడారు; సమితి కార్యదర్శి శ్రీ నరసింహారావు (శారదా కుమార్) వందనాలు చెల్లించారు.



రామాయణ ప్రశస్తి సభలో డా. జంధ్యాల మహతీ శంకర్‌కు సన్మానమంద చేస్తున్న డివి రమణయ్య, డా. కె. నరసింహారెడ్డి, ఆర్.వి. నాగరాజు, ఇలపావులూరు కామేశ్వరరావు.

నెల్లూరు సంగతులు

# పబ్లిక్‌గా బ్లాక్‌లో గ్యాస్ కనెక్షన్లు!

నెల్లూరు టౌన్‌లోని గ్యాస్ ఏజన్సీల వారు మరీ బరితెగించి ప్రవర్తిస్తున్నారు; అధికారులు మామూళ్లు తీసుకొని మౌనం వహిస్తుండడంతో వారు ఆడింది ఆట, పాడింది పాటగా వుంది. టౌన్‌లోని ఏ ఏజన్సీలోనూ గ్యాస్ సిలిండర్ల డెలివరీ, బుకింగ్ ప్రకారం జరగడం లేదు. పలుకుబడి కలిగిన వారికి సిలిండర్ రేటు కన్నా అధికంగా చెల్లించిన వారికి ముందుగా సిలిండర్లు ఇచ్చేస్తున్నారు. దినివల్ల బుకింగ్ చేసుకొన్న సగటు పౌరులు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నది. ఇటీవల టౌన్‌లోని కొన్ని ఏజన్సీలకు కొత్త కనెక్షన్లు, డబుల్ సిలిండర్లు విడుదలయ్యాయి. అవి ఏజన్సీల పాలిట బంగారు గనులుగా వుపకరిస్తున్నాయి.కొత్త కనెక్షన్‌కు సిలిండర్ డిపాజిట్‌గా 900, రెగ్యులేటర్ డిపాజిట్‌గా 100, గ్యాస్ సిలిండర్ రీఫిల్‌కు 138.50 వెరసి 1,138.50 రూపాయలు వినియోగ దారుల నుంచి వసూలు చేయాలి. కాని అందరూ నాలుగు వేలకు తక్కువ కాకుండా వసూలు చేస్తున్నారు. అదనపు సిలిండర్‌కు 2,500 రూపాయల నుంచి రేటు మొదలు పెడుతున్నారు. పద్మశ్రీ గ్యాస్ ఏజన్సీలో ఈ వ్యాపారం తారా స్థాయిలో నడుస్తున్నట్లు తెలిసింది. 91లో బుకింగ్ చేసిన కనెక్షన్ల విషయంలో ఈ బేరం మరీ బాహాటంగా ఉందట. సివిల్ సప్లయిస్, విజిలెన్స్ అధికారులకు తాము సక్రమంగా

## విజిలెన్స్ శాఖకు దినమామూళ్లట!

మామూళ్లు ఇస్తున్నప్పుడు మా మీద చర్యలెట్లా తీసుకొంటారని వీరు దబాయిస్తున్నారు. గతంలో ఇదే మాదిరి ఆరోపణలు రావడం వల్ల విజిలెన్స్ దాడి జరిపి పద్మశ్రీ ఏజన్సీని క్రితం ఒకసారి మూసేయించారు. రాజకీయ నాయకుల ప్రమేయంతో ఇటీవలే తిరిగి తీశారు దీన్ని; మళ్లీ తమ మామూలు అక్రమాలు ప్రారంభించారు. టౌన్‌లోని గ్యాస్ ఏజన్సీల పనితీరును కలెక్టర్ ఒక్కరే సరిదిద్ద గలరు.

# లారీదెబ్బలకు భయపడం- ఉద్యమం నుంచి వెనక్కు వెళ్లం!

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని కూలదోయాలన్న కోరిక సిపిఎం పార్టీకి లేదు. అయితే చంద్రబాబు చేపట్టే ప్రజా వ్యతిరేక ధోరణులకు గుడ్డిగా మద్దతివ్వడం మా బాధ్యత కాదు అన్నారు - సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు టిపి భానురాజు. మద్యం బెండర్ల సందర్భంగా తమ పార్టీ కార్యకర్తలపై పోలీసుల జులుంకు వ్యతిరేకంగా 26 తేది నిర్వహిస్తున్న ప్రదర్శన, సభ వివరాలను వెల్లడించను ప్రెస్ క్లబ్‌లో పత్రికల వారితో మాట్లాడారాయన. మద్యం బెండర్లపై నిరసన ప్రకటించిన తమ పార్టీ కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం దాడి చేసిందని సిపిఎం పార్టీ అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు. దీనికి చంద్రబాబు మూల్యం చెల్లించాల్సి వస్తుందని; జిల్లాలో మద్య నిషేధ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా పెంచిన తమ పార్టీ ఇప్పుడు కూడా అదే నిర్ణయం మీద నిలబడి ఉన్నట్లు చెప్పారు. పోలీసులు జరిపిన పాశవిక దాడిలో పార్టీ జిల్లా కార్యదర్శి జక్కా వెంకయ్య ఉన్నా లారీ దెబ్బలు తప్పివి కావని, ఇటువంటి దాడులకు పార్టీ

## సిపిఎం నేతలు ప్రతిజ్ఞ బూనారు!

భయపడదని గట్టిగా చెప్పారాయన. జిల్లాలో కొత్తగా పెట్టబోతున్న మద్యం షాపులను, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల వాళ్లు హస్తగతం చేసుకొన్నారని; కాంగ్రెస్ పార్టీకి ఉద్యమంలో పాల్గొనాలనే నిజాయితీ ఉంటే ఆ పార్టీ వారు తెరిచే షాపులను తెరవనీకుండా చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కమిటి సభ్యుడు చిట్టిటి రమణా రెడ్డి, డివైఎఫ్ఐ అధ్యక్షుడు నరహరి కూడా పాల్గొన్నారు.

## రామాయణ ప్రశస్తి సభ

రామాయణ ప్రశస్తి సభ 20 తేది టౌన్‌హాల్‌లో వర్తమాన సమాజం యాజమాన్యాన ఘనంగా జరిగింది. సభాధ్యక్షులు ఆర్‌వి నాగరాజు మాట్లాడుతూ రామాయణం మానవులకు నిత్య పారాయణ గ్రంథ మన్నారు. భాగవత, ప్రబంధ కవుల ప్రభావమున్న రచయిత దుగ్గెొట్టి వెంకట రమణయ్య గ్రంథంలో ఇవే భావాలు వ్యక్తీకరించినట్లు చెప్పారు. వక్తగా విచ్చేసిన విజయవాడ శాతవాహన కళాశాల తెలుగు రీడర్ డాక్టర్ జంధ్యాల మహతీ శంకర్ ఎందరో మహానుభావుల పుస్తకాలను, మస్తకాలను మధించి

కొరవ 11 పేజీలో

A LION IN THE CEMENT WORLD

సిమెంటు రంగంలో రారాజు

ప్రియా సిమెంట్

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి ఉత్పాదన

## జిల్లా వార్తలు

# గూడూరు కామాంధుడ్ని కాపాడబోవడం నీచం!

వైద్యం కోసం తన వద్దకు వచ్చిన ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేయబోయిన గూడూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ సుబ్బారెడ్డిని రక్షించడానికి రెండు పార్టీల నేతలూ కలిసి నీచమైన ప్రయత్నం చేస్తున్నారు. సైదాపురం గ్రామానికి చెందిన ఒక పదహారేళ్ల బాలిక తరచూ తల నొప్పి వస్తుండడంతో పరీక్షలు చేయించు కొనేందుకు 17 తేది గూడూరు వచ్చింది. డాక్టర్ రామసుబ్బారెడ్డి ఆమెను పరీక్షించి, ఎక్స్‌రే తీయించుకు రమ్మని చీటి వ్రాసిచ్చారట. ఆ సమయంలో ఎక్స్‌రే ఆపరేటర్ లేకపోవడంతో, ఆమె సైదాపురం తిరిగి వెళ్లి18 తేది మళ్లీ ఆసుపత్రికి వచ్చింది. రేపోమాపో రిటైర్డ్ కాబోతున్న ఈ డాక్టర్‌కు బాలిక అందం మరులు గొల్పినట్లుంది.ఎక్స్‌రే ఫిలింతో బాలికను తన ఇంటికి పంపమని అటెండర్‌కు చెప్పి వెళ్లిపోయాడట. అతడి దుర్బుద్ధి తెలియక అమాయకంగా అతడి ఇంటికి వెళ్లిన బాలికను పరీక్ష చేయాలని బెడ్ రూంలోకి తీసుకెళ్లాడట. అక్కడ అసభ్యంగా ప్రవర్తించి, అత్యాచారం చేయబోయే సరికి బాలిక కేకలు పెట్టడంతో భయపడి వదలి పెట్టాడట. డాక్టర్ దుశ్చర్యను ఆమె తన తండ్రికి తెలియ జేయడంతో అదే రోజు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు నమోదైంది. ఇప్పుడా డాక్టర్‌ను రక్షించేందుకు తతిమా డాక్టర్లు కంకణం కట్టుకొన్నారు. తెలుగు దేశం, కాంగ్రెస్ నాయకుల సహాయంతో ఆమె తల్లి తండ్రులను రాజీచేసుకోమని భయపెట్టారట. వారా వత్తిడులకు తలవొగ్గ లేదు. దింతో పోలీస్‌లతో కలసి కేసును నీరు గార్చేందుకు నానా పాట్లు పడ్తున్నారు. కాంగ్రెస్, తెలుగు నాయకులు వారికి సహకరిస్తున్నారట. అంత కంటె నీచం ఇంకొకటి వుండదు. డాక్టర్‌ను అరెస్ట్ చేయమని ప్రజా సంఘాలు 23 తేది గూడూరు ఆర్డీఓ ఆఫీసు ముందు ధర్నా చేసాయి. ఉన్నతాధికారులు ఈ కేసు విషయంలో తొక్యం చేసుకొని ఆ డాక్టర్‌కు బుద్ధి చెప్పడం అవసరం.

**తెలుగుదేశం, కాంగ్రెస్ నేతలు కలిసి తప్పు చేస్తున్నారు!**

### వెంకటగిరి
### ఇళ్ల స్థలాల బాగోతం!

వెంకటగిరి మండలంలో ఇంటి నివేశన పట్టాల మంజూరు విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. ఇళ్లున్న వారికి, ఒకే కుటుంబంలోని వ్యక్తులకు, బినామీ పేర్లతో పట్టాలిచ్చారు. అర్హత వున్న ఎస్.సి. ఎస్టీ, బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి పట్టాలు మంజూరు విషయంలో అన్యాయం జరిగింది. గతంలో సి. సుబ్బారావు ఎమ్మార్వోగా పనిచేస్తున్నప్పుడు కొందరు భజన పరులు ఆయన చుట్టూచేరి ఇళ్ల స్థలాల పట్టాలు పొందారు. ఈ ఎమ్మార్వో ప్రకాశం జిల్లాకు చెందిన వాడు కావడంతో, చివరి వరకు మండల రాజకీయాలను అర్థం చేసుకోలేక పోయారాయన. తరువాత ఎమ్మార్వోగా నియమితులైన సుబ్బారావు రాజకీయ పార్టీల వారు చెప్పినట్లుగానే పట్టాలు మంజూరు చేసి తన పని పూర్తయినట్లు భావించారు. గూడూరు ఆర్డీఓ ఈ విషయమై విచారణ చేస్తే చాలా [illegible]




గూడూరు వెలమ సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పురిటి శ్రీనివాసులు, కార్యదర్శి డి. జనార్దన నాయుడు, డాక్టర్ భుజగేంద్ర రావు, పార్థసారథి, సుందర రామయ్య, సూర్య ప్రకాశరావు, వల్లూరు ప్రకాశరావు తదితరులు.

# సారా కాంట్రాక్టర్ల కురుక్షేత్రంగా సూళ్లూరుపేట!

మద్యం షాపులు ప్రారంభం కాకమునుపే సూళ్లూరుపేటలోని మద్యం కాంట్రాక్టర్ల మధ్య అంతర్యుద్ధాలు మొదలయ్యాయి. సూళ్లూరుపేటలో రెండు మద్యం షాపులకు బెండర్లు పిలిచారు.టౌన్‌లోని షాపు తమిళనాడులోని సారా సామ్రాట్ భూపతి నాడార్ చేజిక్కించు కొన్నారు. రైలుకట్ట అవతల షాపు మాత్రం సూళ్లూరుపేటలోని మాజీ సారా సామ్రాట్లులకు వచ్చింది. బాగా వ్యాపారం జరిగే షాపు తమకు రాకపోయేసరికి స్థానికంగా బలమున్న

**మద్రాసు నుంచి రౌడీల దిగుమతి!**

నాయకులు నాడార్‌ను గిరి గొడవకు పిలిచారట. కొత్తగా షాపు పెట్టేందుకు

కొరవ 12 పేజీలో


## ఉత్తరక్రియలు



మా అభ్యున్నతిని ఆకాంక్షించే, మా యింటి దీపం,
మా హృదయాలలో చెరగని ముద్ర వేసిన

**నూకలపాటి లీలావతమ్మ గారు**

*10.4.1997* తేది బేస్తవారం స్వర్గస్తురాలైనది.
ఆమె లేని లోటు తీర్చలేనిది. ఆమె ఆత్మకు చిరశాంతిని
కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

29.4.97 తేది మంగళవారం – నిలుపు
30.4.97 తేది బుధవారం – పెద్దకర్మ

మద్రాసు, విరుగంబాకం, సాలిగ్రాం బస్టాండు దగ్గర, రాజాజీ కాలనీ,
ఫ్లాట్ నెం. 5 లో జరుగును. కావున బంధుమిత్రులు
తెలియగోరుతాము.

భర్త: ఆదిశేషారెడ్డి

కొడుకు - కోడలు: సుధాకరరెడ్డి – సునీల

కుమార్తెలు - అల్లుళ్లు: గిరిజ – లింగారెడ్డి ప్రసాదరెడ్డి
లత – ఏలూరు మోహన్‌రెడ్డి

Phone: 044 – 4813129
Madras – 600 092

# నెల్లూరు వుబ్బలు

## విశ్లేషణ

### స్పిన్నింగ్ మిల్ మూత– కార్మికులు విధులపాలు

నెల్లూరు స్పిన్నింగ్ మిల్ మూత పడిపోయింది. దాదాపు ఏడాది పైనుంచి చస్తూ బ్రతుకుతూ వుండిన మిల్‌కు చావు ఖాయం చేసి, తులసి తీర్థం పోసేశారు. బిల్ కట్టడానికి డబ్బులేక పోవడంతో కరెంట్ కట్ చేసేశారు; నూలు కొనడానికి నిధులు లేకపోవడంతో మిషన్లు మూలపడ్డాయి. ఫలితంగా వెయ్యి మంది కార్మికులు విధిన పడ్డారు.

ఆషాఢ భూతుల వంటి మేనేజింగ్ డైరెక్టర్లు, శ్రద్ధలేని జాయింట్ కలెక్టర్ల దుష్పరిపాలనే ఈ మూతకు కారణం. ఐదారేళ్ల ఇవతల వచ్చిన ప్రతి ఎం.డి. కూడా దీన్నొక అవినీతి గనిగా మార్చేశారు. దొరికిన దంతా తినేశారు. నాసిరకం నూలుకొని, చవకబారు వ్యాపారాలు చేసి మిల్‌ను దివాలా తీయించారు. సహకార రంగం కావడంతో, అమ్మ అబ్బలేని అనాధ పలె, అడిగేవాడు లేక ఇట్లా అభాసు పాలైపోయింది పరిశ్రమ. ప్రైవేటు రంగంలోని స్పిన్నింగ్ మిల్‌లు తమ యజమానులను కుబేరులుగా పెంచుతుంటే – ఈ మిల్ మాత్రం కార్మికులను బికారులుగా చేసి విధిన పడేసింది. ఇప్పుడైనా కరెంట్ సౌకర్యం కల్పించి, 50 లక్షల విలువ గల్గిన నూలు సరఫరా చేస్తే మిల్ పునరుజ్జీవం పొందుతుంది. ఆ పుణ్యం కట్టుకొనే నాధులే లేరు.

ఏది ఏమైనా మిల్ ఇట్లా మూతపడడం బాధాకరం. ఒకేసారి వెయ్యి మందిని నిరుద్యోగులుగా విధిన పడేస్తున్నామని తెలిసీ అధికారులు అందుకు సమకట్టడం అన్యాయం. జిల్లా మంత్రులు తోక్కం చేసుకొని మిల్ తెరిపించ గల్గితే, కార్మికుల ఇళ్లలో పొయ్యి వెలిగించిన పుణ్యం సంపాదించుకొంటారు.

### రాజేశ్వరి గుడి దీక్షలు ఆగలేదు!

నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం ఎదుట నిరాహార దీక్షల శిబిరం ఇంకా కొనసాగుతూనే వుంది. తమను అన్యాయంగా వుద్యోగాల నుంచి తొలగించారనే ఆరోపణతో ఆర్చకులు, అటెండర్లు, స్వీపర్లు అన్నం మానేసి నిరసన తెల్పుతున్నారు. వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవడానికి తమ సమ్మతి తెల్పుతామని ఎమ్మెల్యే రమేష్ రెడ్డి దగ్గర అంగీకరించిన ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆయనటు పోగానే ముఖం తప్పించేశారట. దీక్షలో వున్న వుద్యోగులకు ఎన్‌జిఓ సంఘం తమ మద్దతు ప్రకటించింది.

సంకుచిత దృక్పథంతో ఉద్యోగులను విధిన పాలేసి దేవాలయాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. రమేష్ రెడ్డి చొరవ తీసుకొని ఈ సమస్య పరిష్కరించ కుంటే దేవాలయం ప్రతిష్ట మంట గలిసి పోతుంది.

### బ్రాందీ అంగళ్లు తెరవడం కష్టం

అల్ప సంపాదనకు ఆశపడి, లక్షలకు లక్షల రేట్లు పెట్టి, టెండర్ల ద్వారా బ్రాందీ అంగళ్లు స్వంతం చేసుకున్నవారు ఇప్పుడు ఇబ్బందులలో పడిపోయారు. హైకోర్టు కేసు వల్ల ఎప్పటి నుంచి అంగళ్లు అనుమతిస్తారో తెలియడం లేదు; వారి తొందర, ఆత్రం చూసి గది బాడుగలు కూడా లక్షల్లో చెప్పున్నారట యజమానులు. ఇంకొక ప్రక్క పోలీసుల పుణ్యమా అని ఉద్యమం గట్టి పడింది. సిపిఎం, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మూడూ స్థిరంగా వున్నాయి. అంగళ్ల ఎదుట పికెటింగ్‌లకు రెడీ అవుతున్నారు. ఈ గందర గోళాల మధ్య నెల్లూరు టౌన్ వరకు మద్యం పాపులు తెరవడం కష్ట సాధ్యమేమో సన్నిస్తుంది. టౌన్‌లోని మహిళలు కొంచెం చొరవ చూపితే వాటి తలుపులు శాశ్వతంగా మూత పడతాయి.

### ఆర్టిసి సమ్మె

ఆర్టిసి ఉద్యోగులలో ఒక వర్గం సమ్మెకు దిగడం వల్ల జిల్లా మొత్తం మీద 85 రూట్‌లలో బస్‌లు నడవడం లేదు. 132 మంది డ్రైవర్లు, 146 మంది కండక్టర్లు, 100 మంది ఇతర సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారట. రోజుకు 3 లక్షల రూపాయల నష్టం ఆర్టిసికి!

### రేపటి నుంచే ఎలక్ట్రానిక్ ఎక్సేంజి

నెల్లూరు టౌన్‌లో రేపటి (26 తేది) నుంచి ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్సేంజి పనిచేయడం ప్రారంభిస్తుంది. ఎమ్మెల్యే శ్రీమతి పనబాక లక్ష్మి ఎక్సేంజికి స్విచ్ ఆన్ చేస్తారు. బృందావనంలో 9 వేల లైన్లు, కొండాయ పాళెం గేటు దగ్గర మూడు వేల లైన్లతో ఎక్సేంజి ప్రారంభమౌతుంది.

### లాయర్లు నాలుకలు పీకేసు కొంటున్నారు!

రెండు వారాల క్రితం బార్ భవనంలో బీర్ బాటిళ్ల యుద్ధం జరిగిందని ఈ శీర్షికన పచ్చిన ఒక చిన్న వార్తపై బార్ అసోసియేషన్ తరపున నిరసన తెల్పాలని ప్రయత్నం జరుగుతూందట. గతవారం టి. శ్రీహరి అనే పకీలు మాకు లీగల్ నోటీసు ఇచ్చాడు; ఈ వారం జివి కృష్ణా రెడ్డి అనే కాపువీది పకీలు నోటీసు పంపాడు. ఉన్న మాటంటే వీరికి ఎందుకింత తలుగో మాకర్థం కావడం లేదు. బార్ అసోసియేషన్ గదిలో పేకాట జరగడం లేదని ఏ న్యాయవాదైనా గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పగలడా? అది తరచూ వ్యసనాలకు నిలయంగా వుపయోగ పడడం లేదని చెప్పగలరా? గౌరవ ప్రదమైన బార్ అసోసియేషన్

కొరవ 7 పేజీలో


## ఖాళీ స్థలం అమ్మబడును


నెల్లూరు లక్ష్మీపురంలో
సుమారు 60 అంకణముల ఖాళీస్థలం
అమ్మబడును. వివరాలకు

ఫోన్ నెం. 23795, 23796

## మెట్ట భూమి అమ్మకం.

పొదలకూరుకు నాలుగు కిలోమీటర్ల దూరంలోని నరసింహ ఖండ్రిగలో నీటివసతి కల్గిన 100 ఎకరాల మెట్ట భూమి అమ్మబడును. వివరాలకు

వి. కృష్ణమూర్తి
c/o జమీన్‌రైతు, నెల్లూరు - 4, ఫోన్: 27354

## సంస్మరణ

పూజ్యులు, మా తండ్రి

## వల్లపురెడ్డి సుబ్బరామిరెడ్డి గారి

పదమూడవ వర్థంతి **26.4.97** తేది

ఆ కీర్తి మూర్తిని సంస్మరిస్తూ
నివాళి అర్పిస్తున్నాము.

కుమారులు
మరియు కుటుంబ సభ్యులు

# సణుగుడు

* పోలీస్ చాలా బాధపడినట్లుంది!
* మంత్రిగారు భయపడ్డారా?

మద్య నిషేధ కార్యకర్తలపై పరమ పాశవికంగా జరిపిన పోలీస్ జాలుంను నిరసిస్తూ గతవారం జమీన్ రైతులో ప్రచురించిన వార్తా కథనం పోలీస్ అధికార్లను కష్టపెట్టి నట్లుంది. మమ్మల్ని మరీ పశువుల కంటే హీనంగా చిత్రించారని బాధపడ్డారు ఒక అధికారి.

నిజమే – పోలీస్‌ను అంత కఠినంగా విమర్శించే సాహసం ఏ పత్రికలూ చేయవు. ఎంత భీకరాలు పల్కినా – జర్నలిస్టులకు పోలీసంటే భయమే! ఎక్కడో సందు చూసి డొక్కలో లాఠీతో పొడుస్తారని జంకు. అందువల్లే పోలీస్ వార్తల పట్ల కొంచెం వళ్లు దగ్గర పెట్టుకొని వ్రాస్తుంటారు జర్నలిస్టులు. అది తెలిసి మేము అంత పరుష పదజాలం వాడామంటే – ఆ రోజు పోలీస్ ప్రవర్తన అంత హేయంగా వుండడమే కారణం. తమను కించ పరిచారని వగస్తున్న పోలీసులు – ప్రజల పట్ల కామెంత క్రూరంగా ప్రవర్తించింది ఒకసారి ఆత్మ పరీక్షన చేసుకో గల్గితే మరొకసారి ఇటువంటి దురదృష్టకర పరిస్థితులు తలెత్తవు.

మీరెప్పుడూ అంతే – పోలీసుల పేరు చెప్తేనే వంటి కాలిమీద లేస్తారు అన్నారొక అధికారి. అది సరైన అభిప్రాయం కాదు. పోలీసుల పట్ల మాకేమీ ద్వేషం లేదు; కోపం వుండదు. పోలీస్ చేసే మంచి పనులను జమీన్‌రైతు ఎప్పుడూ హర్షిస్తుంది; ప్రోత్సహిస్తుంది. తప్పు కన్పించినప్పుడు నయగారపు మాటలతో నంగినంగిగా చెప్పడం మాచిత కాదు – నాటుగా, వున్నది వున్నట్లు చెప్పడమే మా తత్వం. అంతకు మించి మరే దురుద్దేశ్యాలూ లేవు.

* * *

నెల్లూరు మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి 18 తేది ఉదయగిరికి వెళ్లడానికి కావలిలో రైలు దిగి, అట్నుంచి అటే రైలెక్కేశారు. నెల్లూరు వైపు ముఖం త్రిప్పి చూపించ లేదు.

మద్య నిషేధం సడలింపు తర్వాత ఒకసారి నెల్లూరుకు వచ్చి వెళ్లారు చంద్రమోహన రెడ్డి. ఆ రోజు గద్దర్ బంద్; దండిగా పోలీస్ బందోబస్తు వుండింది. ఏ గొడవా లేకుండా సాయంత్రం వరకు వూపిరి బిగపట్టి గడిపి, రైలెక్కేశారు. ఆ తర్వాత పోలీస్ లాఠీచార్జీతో ఉద్రిక్త పరిస్థితు లేర్పడడం వల్ల నెల్లూరుకు వస్తే ఆడవాళ్లు చీపుర, చేటలు పట్టుకొని ఎదురొస్తారని భయపడు తున్నట్లున్నా డాయన.

ఇప్పుడు కాకపోతే రేపైనా తప్పదు; తెలుగు మంత్రు లందరికీ ఆ సత్కార భాగ్యం సంక్రమింప జేశాడు చంద్రబాబు. గవర్నరొకే తప్పలేదు – ఆడవాళ్ల శాపనార్థాలు భరించడం; మంత్రులెట్లా తప్పించుకో గలరీ ఛీత్కారాల సత్కారం? భయపడి తప్పించుక తిరగడం కంటే, తలవంచి ఒకసారి చీవాట్లు తినేస్తే చలి తీరిపోతుంది గదా?

## నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

తాము చేస్తున్న తప్పును, చేయడం లేదని ప్రకటించేంత ఆత్మవంచనకు పూనుకో గలదని మేము భావించడం లేదు. అంతకు వారు దిగజారితే మేము చేయగల్గింది ఏదీ లేదు.

కృష్ణారెడ్డి గారు తన లీగల్ నోటీసులో ఆ సంఘటన సమాచారం అందించిన వారెవరో చెప్పుంటే న్యాయపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అది ఈ జన్మలో జరగదు. పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరం అయిన హెచ్చరిక. అటువంటి ఆశలుంటే వదిలేసుకోండి!

## నెల్లూరులో సి టి స్కాన్

వంట్లో ఎటువంటి రోగం వున్నా క్షణాలలో తెల్చి చెప్పే అధునాతన వైద్య పరికరం – హోల్ బాడీ సి టి స్కాన్ – నెల్లూరుకు వచ్చింది. ఆర్‌టిసి బస్టాండు దగ్గర, రమేష్ రెడ్డి నగర్‌లో డాక్టర్ కోవి రమణ కుమార్ ఈ ఖరీదైన పరికరం నెలకొల్పారు. కోటికి పైన విలువ చేస్తుందది. మద్రాసు అపోలో వంటి పెద్ద పెద్ద కార్పొరేట్ ఆస్పత్రులలో తప్ప ఇతరత్రా ఎవరూ భరించలేని సి టి స్కాన్‌ను నెల్లూరుకు తెప్పించడం చాలా పెద్ద సాహసం క్రిందే లెక్క. హైదరాబాదు మెడ్విన్ ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ కాకర్ల సుబ్బారావు 20 తేది ఉదయం స్కాన్‌కు స్విచాన్ చేశారు.

నెల్లూరు రోగులకు వరప్రసాదిని వంటి పరికరాన్ని అందుబాటులోకి తెచ్చిన రమణ కుమార్‌ను అభినందిస్తున్నాం.

## భాస్కరరావు ఉచిత గుండె వైద్యం

హైదరాబాదు, మహావీర్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ బి. భాస్కర రావు 13 తేది గూడూరు డాక్టర్ వైకె ప్రభాకర రెడ్డి ఆస్పత్రిలో ఉచిత హృద్రోగ పరీక్షా శిబిరం నిర్వహించారు. 50 మంది రోగులను పరీక్షించి వైద్య సలహాలు ఇచ్చారాయన. వసుంధరా మహిళా వికాస్ సంస్థ ఈ శిబిరం నిర్వహించింది. మే నెల రెండవ ఆదివారం కూడా ఆయన ఇక్కడ మరొకసారి ఉచిత పరీక్షలు చేస్తారు.

## బళ్లారి పాతకుని భూరి విరాళం

రెండు కిడ్నీలు చెడిపోయి, మరణావస్థలో వున్న తన కుమారుడ్ని ఆదుకోమని నెల్లూరు సుబ్రహ్మణ్యం అనే రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గత వారం జమీన్‌రైతులో చేసిన విజ్ఞప్తికి స్పందించి బళ్లారి నుంచి నెల్లూరులోని యంజి బ్రదర్స్ మాజీ మేనేజర్ శ్రీ ఆర్‌ఎస్ గౌడ రూ.500ల విరాళం పంపారు. శ్రీ గౌడ బళ్లారిలో మారుతి ఫార్మ్ సర్వీసెస్ పేరిట మాసీ ఫెర్గుసన్ ట్రాక్టర్లకు డిలర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన జమీన్‌రైతు పాఠకులు.

పత్రికా వార్తకి స్పందించిమానవత్వం ప్రదర్శించిన గౌడ గారికి అభినందనలు తెల్పుతున్నాము.

## వక్ఫ్ ఆస్తుల పరిశీలనకు శాసనసభా కమిటి!

నెల్లూరు జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల ప్రస్తుత స్థితిగతులు తెలుసు కొనేందుకు, శాసన సభ్యులతో కూడిన ప్రత్యేక కమిటి 27, 28 తేదిల్లో జిల్లాలో పర్యటిస్తుంది. 27 తేది ఆత్మకూరు, అనుమ సముద్రం పేట దర్గాలు వాటి ఆస్తిపాస్తులు చూస్తుంది. 28 తేది నెల్లూరు బారషహీద్, కసుమూరు మస్తానయ్య దర్గాల స్థితిగతులను పరిశీలిస్తుంది. నెల్లూరు టౌన్‌లో రంగడి తర్వాత, ఆస్తులు వక్ఫ్ బోర్డుకి వున్నాయి. కాని, అవన్నీ అన్యాక్రాంత, ఆక్రమణల పాలైపోయాయి. ఇంతకు మునుపు బోర్డులో పనిచేసిన నాయకులు ఆస్తుల వివరాలు రికార్డులన్నీ తారుమారు చేసేశారు. ఏ కమిటీ వచ్చినా చేసేదేముంది?


నిర్మల వక్కపొడి
మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని - నెల్లూరు, A.P.
1 రూపాయి P.T. వక్కపొడి రుచి చూడండి
Phones : STD : 0861 - 23795; 23796; 24796.

KORA
Ph:23210, 26054
JUNIOR COLLEGE
(DAY SCHOLARS)
BOYS & GIRLS
Applications are Invited for Junior & Senior Inter Admissions (With EAMCET Coaching). Contact our Office For Application and Prospectus.
M.P.C & Bi.P.C.
English Medium only.
2nd Language Sanskrit only.
Saraswathi Nagar, Dargamitta, Nellore - 524 003.
ROOPA ADS. Ph:372485

బలాదిలేహ్యం
నరముల బలహీనత, గుండె దడ, అయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధులపై పనిచేయును. జీర్ణశక్తి, రక్తపుష్టి బలము ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల పీపా రూ.45/- మా వద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.
జనార్దన ఆయుర్వేద ఫార్మశి
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు - 524 002


**జమీన్‌రైతు**

**-- చందా చెల్లించండి --**

జమీన్‌రైతు చందా అందరు చందాదారులకు 31.3.97కి పూర్తయ్యింది. 1.4.97 నుండి సంవత్సర చందా దయచేసి వెంటనే చెల్లించి పత్రిక నిర్వహణకు సహాయపడ ప్రార్థన. పోయిన సంవత్సరం చందా బాకీ వున్నవారు కూడా ఈ సంవత్సరం చందాతో కలిపి పంపండి. చందా డ్రాఫ్ట్, ఎం.ఓ. ద్వారా చెల్లించవచ్చు. చెక్ పంపేవారు చందా నంబరు, చందాదారుని పేరు వివరాలతో చెక్కు కమీషన్ రూ.5/-లు కలిపి దయచేసి పంపి సహకరించండి

– మేనేజర్, జమీన్‌రైతు, నెల్లూరు – 524 004

# ఎన్నికలతో పాలకులు మారుతుంటే ఏమి సాధించను ఈ తీవ్రవాదం?

ఈ గ్రంథాన్ని రచించిన శ్రీ అరవిందరావు పోలీస్ శాఖలో ఉన్నతాధికారి. ఉద్యోగ విధుల నిర్వహణలో లభించిన విస్తృత అనుభవానికి, జిజ్ఞాసతో సేకరించిన విశాల అవగాహన తోడై ఈ రచనకు పురికొల్పినట్లు కనబడుతుంది.

అతివాదం అంటే కలవారికి లేని వారికి మధ్య తలయెత్తే సమస్య కాదని; పోలీసు బలగానికి అతివాదులకు మధ్య పొడసూపే సంఘర్షణ కూడా కాదని రచయిత అభిప్రాయం. అయన దృష్టిలో అతివాదం అంటే సాంఘికంగా సక్రమ మార్గం నుండి తొలగిపోయి తప్పుత్రోవ పట్టడం. దీనినే ఆయన Societal Aberration అని పేర్కొన్నారు. దీనికి కారణం - అతివాదులుగా మారిన వారిలో కొంత నేరప్రవృత్తి, కొంత అయోమయం ఉంటటమేనని రచయిత విశ్వాసం. సంఘంలోని వివిధ వర్గాల మధ్య ఏకీభావం లేకపోవడం, వ్యవస్థలోని లోపాల వల్ల మేధావులలో నిరాశ ఏర్పడటం - ఈ రెండు కారణాల వల్లనే

**గ్రంథసమీక్ష**

**నక్సలైట్ టెర్రరిజం**

రచన

**కె. అరవిందరావు**

సమీక్షకుడు

**కె.పి. నారాయణరావు**

యం.ఏ.బి.యల్

రిజైర్డ్ జిల్లా జడ్జి

ప్రతులకు

East West Books (Madras)Pvt.Ltd.,
62-A, Ormes Road, Kilpauk,
Madras - 10.

వెల: రూ 150/-

అతివాదం సహించబడుతూ వున్నదని రచయిత నమ్మకం. ఈ అభిప్రాయాల ప్రాతిపదికగా ఈ గ్రంథ రచన సాగింది. ఈ గ్రంథానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విపులమైన మున్నుడి సమకూర్చారు.

దానికి (extremism) తీవ్రవాదం లేక ఉగ్రవాదానికి (Terrorism) మధ్యగల భేధాన్ని రచయిత చాలా బాగా వివరించారు. అతివాదంలో రాజకీయ పరమైన, సిద్ధాంతపరమైన విలువలకు ప్రాధాన్యం ఎక్కువ; భీతిని కలిగించే పరిస్థితుల ప్రాభవం తక్కువ. దీనికి భిన్నంగా తీవ్రవాదంలో భీతిని కలిగించే పరిస్థితులకే ప్రాధాన్యం. దాని విషయంలో సిద్ధాంతం కేవలం ఒక కుంటిసాకు మాత్రమే అంటారు రచయిత. తీవ్రవాదం తలయెత్తడానికి గల కారణాలను కూడా రచయిత తెలిపారు. (1) స్వార్థం (2) విదేశీపాలన పట్ల విరోధ భావం (3)దేశంలో ఏదైనా ఒక ప్రాంతం స్వయం ప్రతిపత్తిని కోరడం లేక వేర్పాటును వాంఛించడం, (4) సంఘంలో నిరాశా నిస్పృహలతో బాధపడుతున్న వర్గాలు ఏమైనా ఉంటే వారిలో బలవత్తరమైన అసంతృప్తిని రెకెత్తించడం. ఇవన్నీ తీవ్రవాద విజృంభణకు సహాయపడే పరిస్థితులని రచయిత అభిప్రాయం.

ఈ సమస్య చారిత్రక నేపథ్యాన్ని కూడా రచయిత విపులంగా చర్చించారు. ఫ్యూడల్ వ్యవస్థ, జమీందారీ విధానం, నిజాం నియంతృత్వ పాలనల వీటి కారణంగా ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొని తెలంగాణాలో సామ్యవాదం ప్రబలిందని రచయిత అభిప్రాయం. అది భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందు ఉన్న పరిస్థితి. స్వాతంత్ర్యానంతర పరిస్థితి వేరు. జమీందారీలు రద్దయి, క్రొత్తగా భూపరిమితి చట్టాలు వచ్చాయి. కానీ ఈ చట్టాలను అమలు చేసిన తీరు లోపభూయిష్టంగా ఉన్నదని వామ పక్షాల వాదన. మావో నేతృత్వంలో చైనా అమలుపరించిన విప్లవ విధానమే మార్క్సిజం - లెనినిజం యొక్క సర్వోత్తమమైన పద్ధతి అని చారు మజుందార్ నమ్మకమని; సాయుధ విప్లవం ద్వారానే రాజ్యాధికారాన్ని కైవసం చేసుకోవచ్చు, కమ్యూనిస్టు పార్టీ (యం.ఎల్) ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని కూలద్రోసి విప్లవానికి దారి సుగమం చేయవచ్చును అన్న ఆదర్శాలతో 1969లో కలకత్తాలో నూతన పార్టీ ఆవిర్భవించిందని; ఈ పరిణామాల పర్యవసానమే 1968లో శ్రీకాకుళం జిల్లాలో జరిగిన హింసాకాండ అని రచయిత అభిప్రాయ పడ్డారు.


తీవ్రవాదం వల్ల జరిగే నష్టాన్ని గురించి రచయిత ప్రత్యేకంగా గణాంకాలతో సహా వివరించారు. ప్రతి సంవత్సరం భారత దేశంలో తీవ్రవాదులు సగటున 400 నుండి 600 మందిని హతమారుస్తారని; ఇంచు మించు 200 మంది తీవ్రవాదులు, 100 మంది పోలీసులు హతమవు తున్నారని తెలిపారు. ఒక్క 1996లోనే మమారు యాభై ఎనిమిది కోట్ల రూపాయల విలువగల ప్రైవేటు, పబ్లిక్ ఆస్తులను తీవ్రవాదులు ధ్వంసం చేశారట.

నిరుద్యోగులైన యువకులు ఎక్కువగా అతివాదం వైపు ఆకర్షింపబడు తున్నారు. దౌర్జన్యాన్ని ఎదుర్కొని బడుగు వర్గాల వారికి జరిగే అన్యాయాన్ని ప్రతిఘటించాలనే తపన మేధావులలో ఉండడం కూడా సహజమేనని రచయిత అంగీకరిస్తారు. ఆర్.యస్.యు, పిడియస్‌యు, విరసం, ఎపిసియల్‌సి, ఓపిడిఆర్, జన నాట్యమండలి మొదలైన సంస్థలకు పిడబ్ల్యూజితో సన్నిహిత సంబంధం ఉన్నదని రచయిత గట్టి నమ్మకం. టాడా చట్టం కాలదోషం పట్టిపోవడం, వల్ల భయంతో ప్రజలెవరూ తీవ్రవాదులకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వక పోవడం వల్ల - వారిపై ఆరోపించబడిన కేసులు నీరుగారి పోయి దాన్ని అణచివేసే ప్రయత్నాలు విఫలమౌ తున్నాయని; అందువల్లే తీవ్రవాదుల సంఖ్య పెరిగి పోతూవుందని రచయిత అభిప్రాయ పడుతున్నారు.

తీవ్రవాదాన్ని ప్రతిఘటించే టప్పుడు పోలీసుకు ఎదురయ్యే అవరోధాలు; తీవ్రవాదం చర్యలను గురించి విస్తృతంగా పత్రికలలో వస్తున్న ప్రచారం మొదలైన విషయాల గురించి వివరంగా వ్రాశారు రచయిత. భారత దేశంలో నేడు ఉన్న రాజకీయ సాంఘిక వాతావరణాన్ని బట్టి తీవ్రవాదాన్ని నైతికంగా సమర్థించ వచ్చునా అని రచయిత ప్రశ్నిస్తారు. మనది బలమైన ప్రజాస్వామ్య యంత్రాంగం; ఎన్నికల ద్వారా అవసరమైన వ్యవస్థను ఏర్పరచుకొనే వీలుంది; ఎన్నికల ద్వారా ప్రభుత్వాలు మారి పోతుంటాయి. అటువంటప్పుడు తీవ్రవాదం ద్వారా నక్సలైట్లు ఏమి సాధించ దలుస్తున్నారు? వీరిని ఖండించడం కనీస ప్రజాస్వామిక బాధ్యత కాదా అని ప్రశ్నిస్తారు రచయిత. అమెరికా, ఇంగ్లండు వంటి దేశాలలో తీవ్రవాదం నిర్దాక్షిణ్యంగా అణచి వేయబడు తున్నది. రష్యా, చైనాలలోనే కమ్యూనిజం ఇంచుమించు పూర్తిగా అంతరించిన తరువాత అక్కడి సిద్ధాంతాలను మన దేశానికి ఎంత వరకు వర్తింప జేసుకోవచ్చుననేది అందరూ ఆలోచించ వలసిన ప్రశ్న. న్యాయమూర్తులు శ్రీ యం.యన్. రావు, యస్.ఆర్. నాయక్ గార్లు సూచించినట్లు శాంతి సంఘాలను ఏర్పరచి వారి ద్వారా చర్చలను జరిపినట్లైతే సత్ఫలితాలు లభించ గలవనడం నిస్సందేహం.

ఈ గ్రంథంలో రచయిత వెలిబుచ్చిన అభిప్రాయాలు కొన్ని, కొందరికి, అంగీకార యోగ్యం కాకపోవచ్చు. కానీ రచయిత అత్యంత శ్రమ తీసుకొని సమాచారం సేకరించి విస్పష్టమైన రీతిలో తన భావాలను వ్యక్తీకరించి నందుకు ఆయనను అభినందించక తప్పదు.

## మాటలతో ఆట - 53



**అడ్డం:**

1. కైలాసాధిపతి కారు (2)
3. జనాన్ని తరచూ ఇబ్బంది పెట్టేది (2)
5. ఏనుగు డ్రైవర్ (3)
7. పదవ తిథి (3)
9. దగ్గర (3)
11. ఇందులో తాగితేనే కాఫీరుచి, అటునుంచి (2)
13. పేనా డ్రింక్ (2)
15. తుంటరి (3)
17. ఘడియలో అరవై భాగం (4)
19. యాప్లికేట్ (3)
20. తోడుగా వుండేది (2)
21. బుద్ధుదం (3)
24. లంబం కాని ఎడబాటు (2)
26. గణగణమని ధ్వనించే గుంపు (3)
28. ఫ్రెండ్ (2)
29. వెంట్రుకలతో అల్లేది (2)
30. భద్రం (3)
32. విత్తనాల మొలక (2)
33. స్త్రీ (2)
34. పడవ (2)
35. తలలో కాపురం చేసేది (2)
36. శాఖ (2)
37. ఇది పడితే శిథిలమే (3)
39. పేదవాడి ఇల్లు (3)
40. ముంగిట వేసేది (2)
41. గలభా (3)

**నిలువు:**

1. అందమైన తోట (3)
2. దిక్కు (2)
4. తీపికానిది, తిరగబడింది (2)
5. తోటమాలి పంది విష్ణువు తడలడ్డాడు (3)
6. ఈ సుల్తాన్ చాలా ప్రఖ్యాతుడు (2)
8. మెరిసే కాంతి, పనిమి పంటిది (3)
10. జిహ్వ చెప్పేది (2)
12. కోపం (2)
14. ధర్మ జలానికి ఖరీదు కట్టేవాడు తత్తర పడిపోయాడు (3)
16. ఇది మారితే తలవేసిన శబ్దం (3)
17. సమస్తం (3)
18. కాళ్లు.... తీసి పడుకున్నాడని పల్లెల్లో అంటుంటారు (3)
20. మహానటి మొదలు తెగింది (3)
22. బొజ్జ కల్గిన దేవుడు (4)
23. తంత్రులు లేనిది (3)
25. బీదు పాలం (3)
27. ముసలితనం (2)
31. లంబమైన ఉదరం కల్గిన (4)
32. సామెత (3)
33. స్వర్గం (3)
35. కడుపులోని తీగ (2)
38. మాల (2)

**మాటలతో ఆట - 51 సమాధానాలు**

అడ్డం: 1.బోరు 2. నిక్కం 3.పతనం 5.బోటి 6.భద్ర 7.వరాహం 8.వర్త 9.చిరాకు 11.చలి 12.ఉరలు 13. మహా 14.చుట్టం 15.ఱుదుము 16.కాంతి 17.పక్కము 18.పిత 20.ఒజ్జ 21.వందన 23.పూరి 24.పిడ 25. యాచన 26.చెట 27.కలువ 28.ఉమి 30.శిబి 31.బిత్తరి; నిలువు: 1.బోటి 2.నిద్ర 3.పరాకు 4.తపం 5.బోణి 6.భర్త 7.వరాలు 8.వాలి 9.చిరము 10.ఊహ 11.చట్టం 12.ఉదుము 13.మతి 14.మచ్చు 15.ఱుక్క 16. కాంత 17.పజ్ఞ 18.పిన 19.పూరి 20.ఒడలు 21.వంచన 22.దన 23.పూట 24.పికలు 26.చెమిరి 27. కలు 28.ఉత్త 29.మందు.
సరియైన సమాధానాలు వ్రాసినవారు: వి. రామ్మోహన్, నెల్లూరు; పి. శ్రీనివాస్, నెల్లూరు; ఎన్. కళ్యాణి, కావలి. విజేత: వి. రామ్మోహన్.

## పంచాంగం

తేది 27 ఆదివారం భరణి కార్తె ప్రారంభం.
తేది 28 సోమవారం శుక్ర మౌఢ్యమి సమాప్తి.

**ఏప్రిల్ తిథులు**

**చైత్రబహుళ**

తే 26 శని చతుర్థి రా.గ. 12.40వ
తే 27 ఆది పంచమి రా.గ. 11.20వ
తే 28 సోమ షష్ఠి రా.గ 9.38వ
తే29 మంగళ సప్తమి రా.గ. 7.30వ
తే 30 బుధ అష్టమి సా.గ. 5.25 వ

**మే తిథులు**

తే1 గురు నవమి ప.గ. 3.00వ
తే2 శుక్ర దశమి ప.గ. 12.37వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.,

పిటిషన్లతో తయారౌతున్న
మా విజయ వక్కపొడి
25 పైసలు పొట్లాలు
రుచి గమనించండి
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు
ఫోన్ నెం. 23372

**In the court of the Principal District Munsif :: Nellore**

O.P. No. 7/97

(In the matter of the Goods of Pathakota Saraswathamma of Nellore)

(1) Pathakota Lakshminarayana Rao; (2) Konda Venkata Ramana Subrahmanya Prasada Rao ... Petitioners

**జనరల్ నోటీసు**

పై నంబరున పాతకోట సరస్వతమ్మ చనిపోయి నందున సదరు సరస్వతమ్మకి చెందిన నెల్లూరు టౌన్, బాలాజీ నగర్ పోస్టాఫీసులో వున్న మొత్తం రూ.21,835-00లను తీసుకొనుటకు, సక్సెషన్ సర్టిఫికేటు యిప్పించమని పై కోర్టులో పై పిటిషనర్లు పిటిషను దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషను వాయిదా 10.6.97 తేది ఉన్నది. ఎవరికైనా, ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల సదరు 10.6.97 తేది ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించ బడును.

**SCHEDULE**

(Sl.No.) 1; (Name of the Debtor) Post Office, Balaji Nagar, Nellore; (Amount) Rs.21,835-00; (Description and Date of instrument if any by which the debt is secured) Post Office Savings Bank Account bearing No. 1310649.

**D. HANUMANTHA RAO**
Advocate for the Petitioners
Pogathota, Nellore-1.

# రంభ నగ్న రూపం దర్శనం!

ఊటీలో ఒక చిత్రం ఔట్ డోర్ షూటింగ్‌లో రంభ పాల్గొంటున్నప్పుడు జరిగిన మరపురాని సంఘటన ఇది! ఒక సన్నివేశంలో ఆమె డ్రస్ మార్చుకోవాలి. అక్కడంతా అరుబయలు. చాటుగా ఏ చోటూ లేక పోవడంతో రంభ ఇటూ అటూ చూసింది. కొంత దూరంలో ఆ యూనిట్ వ్యాన్ ఆగి వుంది. రంభ గబగబా వెళ్లింది. ఆ వ్యాన్‌కు అవల నిలుచోని తన అసిస్టెంట్ సాయంతో ఒంటి మీద దుస్తుల్ని తీసేసి, వేరే దుస్తులు వేసుకోసాగింది. హఠాత్తుగా ఆమెకు గుండె ఆగినంత పనైంది. పక్కనే ఒక చెట్టు మీద ఆ సినిమా షూటింగ్ చూడడానికి వచ్చిన ముగ్గురు స్టూడెంట్లు గుడ్లప్పగించి ఆమె వంకే చూస్తుండి పోయారు. "అప్పుడు నాకు నిజంగా ఏడ్పు వచ్చేసింది. ఇది విషాదం! ఇక వినోదం చెప్పనా? ఇంట్లో అయితే ఎవరికీ ఎక్కువసేపు స్నానం చేయడానికి వీలుపడదు. ఎప్పుడైనా అవకాశం చూసుకొని గంటల తరబడి స్నానం చేయాలని భలే కోరిక వుండేది నాకు; ఆ అవకాశం ఇంట్లో దొరక లేదు కాని, ఒక చిత్రం షూటింగ్‌లో నాలుగు గంటల పాటు ఒక కొలనులో జలక మాడాల్సి వచ్చింది. అబ్బో! భలే ఛాన్సు! అంది రంభ.

## సుభాష్ చంద్రబోసు మళ్లీ పుడితే?

"సుభాష్ చంద్రబోస్ మళ్లీ పుడితే ఏవిధంగా వుంటుంది అన్న విశ్లేషణ అంతర్లీనంగా సాగే ఇతివృత్తం" అన్నారు బి. కృష్ణారెడ్డి. ఈయన దర్శకత్వం వహించే శ్రీలక్ష్మి ఎంటర్ ప్రైజస్ చిత్రంలో సాయికుమార్, ఆనంద్, చంద్రమోహన్, పరుచూరి వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, జయప్రకాష్ రెడ్డి, ఇంద్రజ, సంధ్యారాణి ముఖ్యపాత్రధారులు. కథ: సంజీవి. మాటలు: పరుచూరి సోదరులు. సంగీతం: రమణీ భరద్వాజ్.



విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న రామాయణం చిత్రంలోని బాలతారలతో ప్రముఖ నిర్మాత ఎం.ఎస్. రెడ్డి, కూరపాటి ఈశ్వరరెడ్డి

# ప్రపంచ చరిత్రలో ఇదే ప్రథమం - సాహసమైనా సత్ఫలం దక్కింది!

సహజ కవి మల్లెమాల సుందరరామి రెడ్డి తాను నిర్మించిన 'రామాయణం' చిత్రంలో నటించిన బాల, బాలికలను హైటెక్ బస్సులో 17 తేది 'కృష్ణా' థియేటర్‌కు వచ్చిన ఈ బాల రామాయణ బృందానికి అఖండ స్వాగతం లభించింది. ఆ స్వాగతం – తన చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణల వల్ల కాబోలు ఎం.ఎస్. రెడ్డి చాలా హుషారుగా కన్పించారు. ఈ సందర్భంగా సింహపురి హోటల్‌లో పాత్రికేయులతో

### రామాయణం బాల బృందంతో ఎంఎస్‌రెడ్డి నెల్లూరు పర్యటన

ముచ్చటించా రాయన. పిల్లలతో రామాయణం చిత్రం తీయడం దుస్సాహసమని ఎందరు నిరుత్సాహ పరచినా మంచిని ఆదరించే తెలుగు ప్రజలపై నమ్మకంతో ఈ చిత్రం పూర్తి చేశాను. ప్రపంచ చరిత్రలో పిల్లలతో రామాయణం వంటి పౌరాణిక చిత్రాన్ని ఎవ్వరూ తీయలేదు. తల్లీ కొడుకులు, భార్యా భర్తలు, పాలకులు – ప్రజలు ఎలా ఉండాలో దృశ్య రూపంగా చూపించేందుకు 'రామాయణం' చిత్రాన్ని ఎంచుకొన్నారని చెప్పారు ఎమ్మెస్ రెడ్డి గారు. ఈ చిత్రంలో ప్రతిపాత్ర ఆదర్శాన్ని సమాజానికి తెలిసేలా చేశాం. రాముడు, రావణుడు పాత్రలలో ఒకరి పైన ఒకరికున్న అంతర్గత గౌరవ భావాలు ప్రతిఫలింప జేయడం జరిగిందన్నారు. పరస్త్రీ వ్యామోహం పతనానికి హేతువు అనే సత్యాన్ని లోకానికి చాటడానికే రావణుడు, రాముని చేతిలో మరణించినట్లు చూపాం; రామాయణాన్ని చదివే ఓపిక, తీరుబడి లేని నేటి సమాజం కనీసం రామాయణ చిత్రాన్ని చూసైనా నైతిక విలువలు నేర్చుకొంటారన్న నమ్మకాన్ని ఎంఎస్ రెడ్డి వ్యక్తం చేసారు.

రాముడు పాత్రధారి మాస్టర్ నందమూరి తారక రామారావు, రావణ పాత్రధారిణి చరణ్ తమ పాత్రలను విలేకరుల ముందు ప్రదర్శించారు. చిత్ర దర్శకుడు గుణశేఖర్, సంగీత దర్శకుడు మాధవపెద్ది రమేష్, రచయిత ఎమ్వీఎస్ హరనాథ రావు, ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రమణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాస్టర్ ఎన్టీఆర్‌ను పలువురు ఈ సందర్భంగా సన్మానించి, పిచ్చిపిచ్చి ప్రశ్నలతో వేధించుక తిన్నారు.

## "పట్టుకోండి చూద్దాం"

శివనాగేశ్వరరావు దర్శకత్వం వహించే "పట్టుకోండి చూద్దాం" చిత్రంలో సురేష్, సంఘవి, జయసుధ, సుధాకర్, బాబూమోహన్, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, గిరిబాబు, రాళ్ళపల్లి, గౌతంరాజు, మల్లికార్జునరావు, వై. విజయ, శ్రీలక్ష్మి, గీత, పద్మ నటిస్తున్నారు. మాటలు: కొమ్మూరి మాధవరెడ్డి. సంగీతం: వీణాపాణి.

## "తాంబూలాలు"

నవీన్, సౌందర్య జంటగా నటించే "తాంబూలాలు" చిత్రంలో కోట శ్రీనివాసరావు, చలపతిరావు, చంద్రమోహన్, శ్రీహరి, ఎ.వి.ఎస్., తనికెళ్ళ భరణి, ప్రియ, కల్పన, అన్నపూర్ణ, శివపార్వతి, ఝాన్సి, ప్రత్యూష, ఉమా చౌదరి పాత్రధారులు. కథ,మాటలు: పోసాని కృష్ణమురళి, సంగీతం:రాజ్. దర్శకత్వం: సాయిప్రకాష్; జూలైలో విడుదల.

## నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

సప్తమాత ఫిలిమ్స్ "ఖ్లూ", బాలాజీ ఆర్ట్స్ "రైట్", శ్వేత సినిమా "ఉనికి", ఫిలిమ్ క్రాఫ్ట్ "కక్ష", హంస పిక్చర్స్ "అగ్ని", హారతి కంబైన్స్ "పగ", వి.ఎస్. ఆర్ట్స్ "శిష్యా", జయలక్ష్మి మూవీ మేకర్స్ "హాలిడే", ఆర్.ఆర్. ప్రొడక్షన్స్ "సుందరాంగుడు", ఎం.వై.ఎం. క్రియేషన్స్ "శ్రీవారికి శుభవార్త", తేజిత్ క్రియేషన్స్ " రౌడీ లాయర్", శ్రీరవిచరణ్ మూవీ క్రియేషన్స్ "ప్రియా - ప్రియతమా".

(కొరవ 11 పేజీలో

# భారతీరాజా కోపానికి ప్రకాష్‌బలి!

డైరెక్టర్ భారతీరాజాకు తమిళ చిత్ర సీమలో ఎనలేని పేరు ప్రఖ్యాతలున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన ఎన్నో అవార్డులు అందుకున్నారు. సినిమా రంగానికి ఎందరో కొత్తవారిని పరిచయం చేశారు. అందు చేత, నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరైనా ఆయన సమక్షంలో చాలా జాగ్రత్తగా ఉంటుంటారు. ఆయన పేరు మోసిన దర్శకుడైన్నప్పటికీ [illegible] గొప్ప పేరున్న నటుడు [illegible] ప్రకాష్‌రాజ్. భారతీరాజా తాజా చిత్రంలో ప్రకాష్ చక్కని పాత్రను ధరిస్తున్నారు. ఒకసారి నిర్లక్ష్యంగా భారతీరాజా ఎదుట సిగరెట్ వెలిగించి, గుప్పు గుప్పున పొగ వదలసాగారు. అది భరించలేని భారతీరాజా వెంటనే ప్రకాష్‌రాజ్‌ను తన చిత్రం నుంచి తొలగించి, మరొక నటునికి కారు పంపి, అతనిచేత ఆ వేషం వేయిస్తున్నాడిప్పుడు!

## ఏమిటో కారణం?

లోగడ రజనీకాంత్ నటించిన తమిళ చిత్రాల తెలుగు పునర్నిర్మాణానికి హక్కులు మోహన్‌బాబుకే దక్కేలా రజనీ చూసుకొనేవారు. కాని, అతని తాజా చిత్రం "అరుణాచలం" హక్కుల కోసం మోహన్‌బాబు ఎంత ప్రయత్నించినా అవినిర్మాత ఎ.ఎం. రత్నంకు దక్కిన విషయంపై పలువురు పలువిధాలుగా అనుకుంటున్నారు. మోహన్‌బాబు మాత్రం చాలా బాధ పడ్డాడట.

## జయభేరి చిత్రం

నటుడు మురళీ మోహన్ సమర్పించే జయభేరి పిక్చర్స్ చిత్రంలో నాగార్జున సరసన టాబూ, హీరా నాయికలు. సంగీతం: శ్రీనివాస చక్రవర్తి. దర్శకత్వం: ఇ.వి.వి. సత్యనారాయణ.


### ఫ్లాట్ బాడుగకు ఇవ్వబడును

Two Bed Rooms Flat, దర్గామిట్ట, కోరా కోచింగ్ సెంటర్ ఎదురుగా, వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్‌లో 1-6-97 తేది నుంచి బాడుగకు ఇవ్వబడును. కారు పార్కింగ్, మంచి నీటి సౌకర్యములతో పాటు – మంచి గాలి, వెలుతురు ఈ Flat ప్రత్యేకత – వాస్తుకు అనుకూలము – బాడుగ నెలకు రూ.2,300/-లు.

**G. SUBRAHMANYAM,** ADE/Telecom, NTS-Quarters, Kovur, Nellore Dist., **Phone Nos: 27460 & 31476**

### CT & T COMPUTER EDUCATION
PROMOTED BY NRIS OF USA
A DIVISION OF HIK GROUP OF COMPANIES

OFFERS 40% FEE DISCOUNT ON THE FOLLOWING COURSES

| COURSE | PRESENT FEE | FEE AFTER DISCOUNT |
|---|---|---|
| CCO | 2000 | 1200 |
| DCA | 4000 | 2400 |
| PGDCA | 6500 | 3800 |

★ CT & T has teaching experience for the last 10 years and trained thousands of students in 74 centres all over the Country.
★ CT & T courses are Recognised by Dept. of Employment & Training.
★ Diplomas issued by CT & T can be registered in all employment exchanges as additional qualification for employment.


TOTAL NO. OF SEATS : 50
QUALIFICATIN : S.S.C. OR ABOVE
NOTE : OFFERING SUMMER COURSE ALSO

CT & T COMPUTER EDUCATION
C.S.C. Complex, 1st Floor, V.R. College Centre, Nellore.
LAST DATE 10-5-'97

### MODERN SCHOOL
Saraswathi Nagar, Nellore-2. Ph: 27788, 27227.

A NEW ERA IN EDUCATION

KIDS GALAXY
IN
MODERN SCHOOL
FOR PLAY CLASS, LKG AND UKG
ADMISSIONS COMMENCED
NO DONATIONS THIS YEAR
ENTRANCE TEST FOR LKG TO X CLASS
WILL BE ON 4TH MAY 1997 AT 9.00 A.M.



## జనవాణి

3 పేజీ కొరవ

చేసి ఉంటే ఒక విశిష్ట గవర్నర్‌గా ఆయన కీర్తి మరింత ప్రకాశించేది.

నెల్లూరు ఎస్. మాల్యాద్రి

### ప్రపంచ బ్యాంకు నిధులు జాగ్రత్తగా ఖర్చు పెట్టాలి

ప్రపంచ బ్యాంకు కాసుల వర్షం కురిపించనున్నదన్న వార్త రాష్ట్ర ప్రజలకు శ్రవణ పేయం. అయితే నిధులు అందగానే సంబరం కాదు. అవి సంపూర్ణంగా సద్వినియోగమై, నిర్మిత పనులు కలకాలం నిలిచినపుడే ప్రయోజనం వెల్లూరుతుంది. డబ్బు ధారాళంగా రావులు వడగానే కాంట్రాక్టర్లు సిరికెట్లు కట్టి గోతులు త్రవ్వుతారు. ఇంజనీరింగ్ అధికారులు చాపక్రింద నీరులా ఖర్చు తడిపి మోపెడు చేస్తారు. వీరికి రాజకీయ వాదులు తోడైతే అవినీతి గుట్టు చప్పుడు కాకుండా ఏరులై పారుతుంది. ఈ విద్రోహ గణం కూడబలుక్కొని పైపై అంతస్తులకు ఎదుగుతూ పనులను తుంగలో త్రొక్కుతారు. కూలిన జొన్నవాడ బ్రిడ్జి; క్రుంగిన స్వర్ణముఖి వంతెన; తెగి, వాగై వరదై పొంగిన తెలుగు గంగ పూండి కాలువ వంటివి జిల్లాలో ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టిన పనులను రాష్ట్ర ప్రభుత్వం నీతి, నిజాయితీగా చేయించాలి.

విశాఖపట్నం ఎం. రామమూర్తి

### కోటమిట్ట విద్యుత్ కార్యాలయంలో ఇక్కట్లు

నెల్లూరు కోటమిట్ట విద్యుత్ కార్యాలయంలో బిల్లులు చెల్లించడానికి వినియోగదారులు నానా పాట్లు పడవలసి వస్తూంది. వసతిలేని అతి చిన్న గదిలో నలుగురు బిల్ కలెక్టర్లను కూర్చొబెట్టడంతో, వచ్చే జనానికి నిలబడే స్థలం లేక త్రోపులాట ప్రారంభమవుతున్నది. టి2, టి2ఎ కౌంటర్లకు అడ్డంగా మనిషి మునిగిపోయే లోతు కాల్వ పారుతున్నది. దీనిపై కప్పు వేయించే విషయాన్ని ఎవరూ పట్టించు కోవడం లేదు. దీనివల్ల ఈ కౌంటర్ల వద్ద కాలువపై ఎగిరి గంతేసే వాళ్లే బిల్లు కట్టగలరు. ముసలి, ముతక మహిళలు పడుతున్నపాట్లు పట్టించుకొనే వారు లేరు. కౌంటర్లలో పనిచేసే బిల్ కలెక్టర్లు కొంచెం కూడా ఓపిక లేనివారు కావడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. చుట్టూ కావాల్సినంత స్థలమున్న ఈ కార్యాలయంలో, బిల్లులు కట్టించుకొనేందుకు విడి కౌంటర్లు ఏర్పాటు చేసే విషయాన్ని అధికార్లు పరిశీలించాలి. అదే విధంగా టి2, టి2ఎ కౌంటర్లు వున్న కాలువపై స్లాబు పోయించమని మనవి.

నెల్లూరు షేక్ జమీర్

### లీకేజి నీచులను కఠినంగా శిక్షించాలి

నిరుడు ఎమ్‌సెట్, ఈయేడు ఇంటర్ పరీక్షా పత్రాలు లీక్ కావడంతో; పరీక్షలు మళ్లీ జరుపుతామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ప్రజల కన్నీళ్లు తుడవడానికి విచారణ లంటారే తప్ప. చివరికొచ్చే సరికి దోషులు ఏదో రకంగా తప్పించు కొంటున్నారు. కాని పరీక్ష మళ్లీ జరుపు తుండడం వల్ల లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు; వారి తల్లి దండ్రులు అనుభవిస్తున్న మానసిక వేదనకు ఎవరూ విలువ కట్టలేరు. ఈ సారి జరిగిన లీకేజిలో పలు పెద్ద తలకాయల ప్రమేయ మున్నట్లు తెలుస్తూంది. వీరు భవిష్యత్తులో ఇటువంటి తప్పులు చేయకుండా తగిన శిక్ష విధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను వెంటనే సవరించాలి.

నెల్లూరు టి.వి. నారాయణ

### అధ్యక్ష తరహాపాలన అత్యుత్తమం!

మనదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విఫలమైందో. సఫలమైందో తెలియడం లేదు. కేంద్రంలో ఈ మధ్య సంకీర్ణ ప్రభుత్వాలు ఎక్కువయ్యాయి. ఈ ప్రభుత్వాల మనుగడ గూర్చి ఎవరూ జోస్యం చెప్పలేకున్నారు. ప్రతి ఒక్క పార్టీ నాయకుడు ప్రధాన మంత్రి కావాలని కలలు కంటున్నాడు. ఇప్పటి పరిస్థితులలో ప్రజలు కోరుకున్న నాయకుడు ప్రధాన మంత్రి కావడం లేదు. అది ఎవరి లోపమో అర్థం కావడం లేదు. అందువల్ల మన దేశానికి అమెరికాతరహా అధ్యక్షపాలన అత్యుత్తమమైనది. ఈ వ్యవస్థలో మాటి మాటికి ఎన్నికలు లేకుండా పోతాయి. సుస్థిర ప్రభుత్వం వస్తుంది. దీని వల్ల దేశం ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించ గలుగుతుంది.

నెల్లూరు వాస్తు రామచంద్ర

### కస్తూరిబా కళాక్షేత్రంలోనా మద్యం టెండర్లు?

స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో, మద్యాన్ని నిషేధించాలని జాతిపిత మహాత్మా గాంధీ సతీమణి కస్తూరిబాయి ఉద్యమించారు. ఆమె పేరుమీద నెల్లూరులో కట్టించిన కస్తూరిబా కళాక్షేత్రంలో మద్యం టెండర్ల ఖరారు కార్యక్రమాన్ని నిర్వహించారు నెల్లూరు అధికారులు. శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళా క్షేత్రమన్న పూర్తి పేరున్న ఈ ప్రాంగణ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం 5 లక్షలు విరాళమిస్తే; కస్తూరిదేవి విద్యాలయ కమిటీ వారు కోటి రూపాయల విలువ చేసే ఎకరా స్థలమిచ్చారు. హెచ్.కె.బాబు కలెక్టర్‌గా పనిచేసే రోజుల్లో 30 లక్షల రూపాయల వరకు వివిధ రూపాల్లో వసూలు చేసి కళాక్షేత్రాన్ని నిర్మింప జేశారు. 'వెంకటేశ్వరుడు' 'కస్తూరిబా' స్మృతి చిహ్నంగా నిర్మితమైన ఈ ప్రాంగణంలో మద్యం టెండర్ల కార్యక్రమం నిర్వహించడం అనైతికం. ఈ పనిచేసి పవిత్ర మూర్తులకు ఎంతో కళంకాన్ని ఆపాదించి పెట్టారు.' అదే విధంగా ఈ ప్రాంగణంలో ప్రభుత్వ ఆఫీసులు పెట్టడం కూడా సమంజసంగా లేదు. దీనివల్ల కస్తూరిబా కళాక్షేత్రం నిర్మించిన లక్ష్యం సక్రమంగా నెరవేరడం లేదు.

నెల్లూరు టి.కె. రెడ్డి

### ప్రకటన

నా కక్షిదారుడైన శ్రీవరం మణి ఆచారి కుమారుడు నాగరాజా ఉత్తర్వుల మేరకు ఇచ్చు బహిరంగ ప్రకటన:

నెల్లూరు కుక్కలగుంట ఏరియాలో ఉన్న డోర్ నం. 12/984, రాజేంద్ర నగర్‌లో గల 7 అంకణముల స్థలం మరియు కట్టుబడి నా కక్షిదారుని స్వార్జితం. కావున, ఎవరికీ, ఏలాంటి హక్కులు, అజమాయిషీలు లేవు. కావున, ఈ ఆస్తిపై మరి ఎవరైనా ఏలాంటి హక్కులు చూపి, అప్పులు చేసి తద్వారా నా కక్షిదారుడి స్వార్జితమైన ఆస్తిపై వచ్చు సివిల్ చర్యలు, ఆస్తిపై అప్పులు మరియు ఏ ఇతర ఉత్తర్వులు చెల్లవని తెలియపరచడ మైనది.

ఉదయగిరి శ్రీనివాసులరెడ్డి
అడ్వకేటు,
జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, నెల్లూరు

## వారఫలాలు


తేది 26.4.97 నుండి తేది 2.4.97 వరకు మేషంలో రవి, బుధ, శుక్రులు ; సింహంలో వక్రకుజుడు; కన్యలో రాహువు; మకరంలో గురువు; వృశ్చిక, ధనుర్మకర కుంభాలలో చంద్రుడు; మీనంలో శని, కేతువులు.



### మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

వృత్తి, వ్యాపారాలలో ఆదాయం, అభివృద్ధి బాగుండును. పనులు నిదానంగా జరిగినా అనుకూల ఫలితాలు కలుగు తాయి. సాంస్కృతిక, సామాజిక కార్యాలందు పాల్గొనుట, మంచి గౌరవ ప్రతిష్ఠలు, పిల్లల విద్యావృద్ధి బాగుండును. తగాదాల వంటి వ్యవహారాలలో తలదూర్చ వద్దు. వారం చివర స్వల్ప అనారోగ్యం, క్రొత్త వ్యక్తుల పరిచయాలు కల్గుగుతాయి.



### వృషభం

(కృత్తిక 2,3,4, పాదాలు; రోహిణి, మృగశిర 1,2పాదాలు)

మిత్రుల అధికారుల తోడ్పాటుతో పనులు జరుగుతాయి. కుటుంబ సభ్యుల, బంధువుల అనారోగ్య వార్తలు వినడం, ఉద్యోగం నందు కార్యశ్రమ, వ్యాపార వృత్తి నిర్వహణ లందు ఆశించినంత ఆదాయం ఉండదు. సత్కాలక్షేపం వుంటుంది. వారాంతంలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.



### మిథునం

(మృగశిర 3,4పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3పాదాలు)

కుటుంబ సమస్యలు, ఉద్యోగాన అదనపు బాధ్యతలు శ్రమ వుంటుంది. అన్ని రంగాలలో జీవనం గలవారికి ఆదాయం బాగుంటుంది. కార్యనిర్వహణ సామర్థ్యం, అనుకూలంగా పనులు నెరవేరడం వారాంతాన స్వల్ప అనారోగ్యం కలుగుతుంది. క్రొత్త పెట్టుబడులకు మంచి సమయం, పిల్లల విద్యా వివాహ ప్రయత్నాలు బాగుంటాయి.



### కర్కాటకం

(పునర్వసు 4వ పాదం; పుష్య; ఆశ్రేషలు)

వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. మంచి శ్రమ తీసుకుంటేగాని పనులు అనుకూలం కావు. కుటుంబ సమస్యలు, వ్యాపార పరమైన సమస్యలు ఎదురు కావచ్చును. ఆరోగ్యం బాగుంటుంది. వారాంతంలో ప్రయాణాలు. సామాజిక కార్యాలలో పాల్గొనడం జరుగు తుంది. మిత్రాధికారుల సహాయం వుంటుంది.



### సింహం

(మఖ; పుబ్బ; ఉత్తర 1వపాదం)

వ్యాపార వ్యవహారాల మీద శ్రద్ధ వహించి జాగ్రత్త పడగలరు. ఆరోగ్యం సరిగా వుండదు. అసహనం, కోపం తగ్గించు కొనవలెను. వృత్తి ఉద్యోగ నిర్వహణలో శ్రమ, క్రొత్త వ్యక్తుల పరిచయం వుంటుంది. క్రొత్త అవకాశాలు లభిస్తాయి. గౌరవ మర్యాదలు బాగుంటాయి. ప్రయాణాలు, శుభ కార్యప్రయత్నాలు ఉండగలవు.



### కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2పాదాలు)

కుటుంబ సమస్యలు, అనవసర తగాదాలు కలుగవచ్చును. ఆరోగ్యం బాగుంటుంది. విసర్జ కావయవాల బాధ వుండవచ్చు. వృత్తి, వ్యవసాయ వ్యాపారాలందు ఆశించిన ఆదాయం రాదు. కాని పనులు చేసి పెట్టే వారు లభిస్తారు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆందోళన కూడా ఎక్కువ. ఋణాలు, పెట్టుబడులకు సమయం కాదు. ప్రయాణా లుంటాయి.

**స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.**



### తుల

(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు )

తగాదాలు, శిరస్సంబంధిత రుగ్మత లుండవచ్చు. ఈ రాశి వారికి ఆదాయం బాగుంటుంది. మిత్రుల అధికారుల తోడ్పాటు ఉంటుంది. ఆస్తి వ్యవహారాలు పరిష్కారానికి అవకాశా లుంటాయి. పిల్లల ఉద్యోగ వివాహ ప్రయత్నాలు అనుకూలించ గలవు. కుటుంబ సౌఖ్యం, క్రొత్త వస్తువులు సమకూర్చు కొనటం జరుగుతుంది.



### వృశ్చికం

(విశాఖ 4పాదం ; అనూరాధ; జ్యేష్ఠ)

వార ప్రారంభంలో ఇంటి సమస్యలు, అనారోగ్య సమస్య బాధిస్తుంది. పనులు నిదానంగా జరుగుతాయి. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలకు ఆటంకా లుంటాయి. అదనపు బాధ్యతలు, బంధువుల రాకపోక లుంటాయి. ఆశించినంత ఆదాయం లేకపోవచ్చును. పెట్టుబడులకు, ఆస్తి కొనుగోలుకు తగిన సమయం కాదు. శుభకార్యాలలో పాల్గొంటారు.



### ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1వపాదం)

వృత్తి, ఉద్యోగ, వ్యవసాయంలో శ్రమకు తగ్గ ఫలితం వుంటుంది. బాకీలు కొంత వసూలు అవుతాయి. ప్రయాణాలు శుభకార్యాలలో పాల్గొనడం, వస్తు, ధనాన్ని పోగొట్టు కొనడం జరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. క్రొత్త పరిచయాలు, అధికారుల ఆదరణ బాగుంటుంది. శుభ కార్య ప్రయత్నాలకు, వృత్తి, వ్యాపార పెట్టుబడులకు అనుకూల సమయం.



### మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణ: ధనిష్ఠ 1,2పాదాలు )

వారాంతంలో బాధ కలిగించు వార్తలు వినడం, ప్రయాణాలు, కార్యశ్రమ ఉంటుంది. ఆర్థికంగా పరిస్థితి బాగుంటుంది. చిన్న గాయాలు తగులుతాయి. సత్కార్యాలలో పాల్గొనడం బంధుమిత్రులతో కాలక్షేపణ ఉంటుంది. ఆస్తి వ్యవహారాలు, అప్పుల వసూలు పరిష్కారం జరుగక పోవచ్చును. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలించే సమయం.



### కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు; శతభిష పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఈ రాశి వారికి ఆదాయం బాగుంటుంది. కోర్టు తీర్పుల అనుకూలత అప్పు వసూళ్లు జరిగే అవకాశం వుంది. కార్యశ్రమ అధికంగా ఉన్నా కార్య సాధకులు కాగలరు. అనవసర ఖర్చులు పెరుగుతాయి. విద్యా, వివాహ ప్రయత్నాలు సత్ఫలితాల నివ్వగలవు. కుటుంబ సౌఖ్యం, ఇతరులచే గౌరవం పొందగలరు. తొందరపాటు ఎక్కువగా ఉంటుంది.



### మీనం

(పూర్వాభాద్ర 4వపాదం; ఉత్తరాభాద్ర; రేవతి)

ఈ రాశి వారికి ఆశించినంత ఆదాయం లభించదు. కొంత ఋణం చేయవలసి వస్తుంది. సామాజిక సాంస్కృతిక కార్యాలలో పాల్గొనడం, అదనపు పనిభారం నిర్వహించుట, కార్యనిర్వహణ దక్షత ఉంటుంది. కుటుంబ ముఖ్యుల అనారోగ్యం, క్రొత్త వస్తువులు కొనడం జరుగవచ్చు. అధికారుల, మిత్రుల సహాయ ముంటుంది.

## ఏభైఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

### నెల్లూరు ముచ్చట్లు

#### పట్టాభి పెండ్లి

బెంగుళూరు క్రైస్తవ 'పోబెల్' కన్య ఆర్య సమాజ 'స్నేహలత'గా మారి 13 తేది తిక్కవరపు రామిరెడ్డిగారి పుత్రులు పట్టాభిరామిరెడ్డి గారిని మద్రాసులో వివాహ మాడెను. వధువు దక్షిణాపథ యూనివర్సిటీలోనూ, వరుడు వుత్తరాపథ శాంతినికేతన యూనివర్సిటీలోను చదువుకొన్న విద్యావంతులు.

***

డేగా రామిరెడ్డిని వెంటేసుకొని జిల్లా కలెక్టర్ రాపూరు తాలూకాలో ఎండలను లెక్కజేయకుండా తిరిగి క్షామ పరిస్థితులను చూచి వచ్చారట. రైతులకు కొంచెం వూరటగున్నది. రాగికి రెమిషన్ కూడా ఇప్పిస్తానన్నారట. పరిస్థితిని స్వంత కళ్లతో చూచాక హృదయం ద్రవించకుండా వుంటుందా మరి.

-విమర్శకుడు

## గొర్రెల కంపెనీ

2 పేజీ కొరవ

దీన్నిబట్టి మనకి అర్థమయ్యేది ఏమంటే – ఈ కంపెనీ గొర్రెల కొనుగోలుకు కేవలం 20 లక్షలు మాత్రమే ఖర్చు పట్టింది. ఎకరా భూమి సరాసరిన 5 వేల లెక్కన కొని వుంటారనుకొన్నా దాని విలువ కేవలం 90 లక్షలు. ఏ ఉద్దేశ్యంతో అయితే పథకం ప్రారంభించారో – దానికి పెట్టిన ఖర్చు ఈ రెండు సర్దుబాటు కలిపి 13 కోట్లలో కేవలం 10 శాతం లోపు. తతిమా పెట్టుబడులన్నీ వారి లెక్కలు యథాప్రకారం నమ్మినా 8 కోట్లా 76 లక్షలు మాత్రమే. ఇంకా వారి దగ్గర 4 కోట్ల కరెన్సీ వుండాలి. అది ఏమైందో ఎవరెవరు పంచుకున్నారో నివేదిక చెప్పడం లేదు. భూమి విలువ పెంచి, బసవయ్య అప్పుకు వడ్డీ కలిపి వాటినన్నిటినీ ఆస్తులుగా చూపించి తాము నిజాయితీ పరుల మన్నట్లు భ్రమ కల్పింప జూస్తున్నారు వీరు.

బసవయ్య కాని, మరొకరు కాని కంపెనీ సొమ్ము స్వాహా చేస్తే అది కంపెనీ నిర్వాహకుల అసమర్థత; అందుకు డిపాజిట్ దారుల బాధ్యత ఏమి వుంది? డిపాజిట్లు కట్టింది గొర్రెలు కొని వ్యాపారం చేయడానికే తప్ప, రియల్ ఎస్టేట్‌లో తగలెయ్య డానికి కాదు. ఆ సొమ్ము తిరిగి దండడం నిర్వాహకుల బాధ్యత. కంపెనీ కష్టాలలో వుంది కాబట్టి ఇక నుంచి ఏటా డివిడెండ్లను నిలిపి వేస్తున్నామని; 20 ఏళ్ల తర్వాతనే సభ్యులను కలుసు కొంటామని ఆ నివేదికలో నిస్సిగ్గుగా, నిర్భయంగా ప్రకటించారు వీరు. ప్రజలను ఇంత దారుణంగా వంచించ డానికి వారికి ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందీ అర్థం కావడం లేదు. రెండేళ్లు కంపెనీని సక్రమంగా నడపలేని ఈ ప్రబుద్ధులు ఇరవయ్యేళ్ల తర్వాత తమ మాట చెల్లించు కొంటామని చెప్పడం పరిహాస ప్రాయం. సభ్యులు గట్టిగాకోరితే భూమిని సమానంగా పంచుతామని చెప్తున్నారు వీరు. అట్లా పంచితే సభ్యులకు వచ్చేది తలా నాలుగు సెంట్లు మాత్రమే. కొండల్లో, కోనల్లో వున్న ఈ భూమి విలువ వీరు చెప్పిన ప్రకారం ఇరవై వేలు వుందనుకొన్నా సభ్యులకు మిగిలే విలువ కేవలం రూ.800లు. అది ఒక ఏడాది డివిడెండ్ కంటె తక్కువ. ఆస్తులు తెగనమ్మితే అందులో సగం విలువ కూడా రాదు.

ఇందు కోసమా సభ్యులు ఎంతో ఆశతో మూడు వేలు లెక్కన చెల్లించింది? మార్కెట్ ధర ప్రకారం వడ్డీ ఇచ్చినా వారికి ఒక్కొక్కరికి ఏడాదికి ఏడెనిమిది వందలు ఇవ్వాలి? బ్యాంకులైనా ఐదు వందల పైన కట్టాలి. అటువంటప్పుడు ఇరవయ్యేళ్లు తాము చిల్లిగవ్వ ఇవ్వమని జెప్పడం పెద్ద మోసం. అటువంటి దగాకోరులను పూరకే వదలడం నేరం అవుతుంది. ఇప్పుడు మోసం చేసినవారు ఇరవయ్యేళ్ల తర్వాత చేయరనే గ్యారంటీ లేదు; అందువల్ల వీరిపై ఇప్పుడే చర్య తీసుకోవడం అవసరం. కంపెనీ నిధులు తరలించి భాగస్తులందరూ తమ స్వంతానికి కొనుగోలు చేసిన ఆస్తులు, తమ బంధువుల పేరిట ప్రారంభించిన వ్యాపారాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సభ్యులకు పంచడం న్యాయం. ఇటు వంటి దగాకోరులు క్షమార్హులు కారు. భాగస్వామ్యుల మధ్య పేచీగా వారు చెప్తున్నది కేవలం డ్రామా అనిపిస్తుంది. సభ్యులందరూ గట్టిగా నిలబడి వీరికి బుద్ధి చెప్పడం అవసరం.

పశువుల మందులు

అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును.

వివేకా మెడికల్స్

16/1295/3, పొగతోట, నెల్లూరు, ఫోన్: 27691

## షేర్‌లోకం

2వ పేజీ కొరవ

ఈ ఫలితాల వల్ల రిలయన్స్ షేర్ పడిపోతుందా, పెరుగు తుందా అన్న జోస్యం చెప్పడం ఎవరి తరమూ కావడం లేదు. అందరికీ అయోమయంగానే వుంది. అందువల్లే షేర్ ధర 305 నుంచి 310 రూపాయల మధ్య తారాడుతూంది. ఈ పరిస్థితులలో ఈ షేర్ ధర పెరిగే కంటే, తగ్గే అవకాశాలే ఎక్కువ.

## నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

రమణీయ రామాయణాన్ని రచించిన దుగ్గొట్టి రమణయ్యకొన్ని పద్యాలలో సంస్కృత పదాల ప్రౌఢిమ, మరికొన్ని పద్యాలలో తెలుగు పలుకుబడులను చిలికించినట్లు చెప్పారు. సంగీత విద్వాంసులు ఇలపావులూరి కామేశ్వర రావు రమణీయ రామాయణంలోని కొన్ని పద్యాలను శ్రావ్యంగా, పఠించారు. గ్రంధకర్త దుగ్గొట్టి వెంకట రమణయ్య వక్తలను ఘనంగా సన్మానించారు. డాక్టర్ కె. నరసింహా రెడ్డి స్వాగతం పలికి, వందనాలు చెల్లించారు.

### స్టాటిస్టిక్స్‌లో డాక్టరేట్



నెల్లూరు వేణుగోపాల స్వామి కాలేజి స్టాటిస్టిక్స్ విభాగాధిపతి శ్రీ ఆర్‌విఎస్ ప్రసాద్‌కు వెంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. "అన్ ఎ క్లాస్ ఆఫ్ ఇన్వెంటరీ మోడల్స్ విత్ స్టాక్ డిపెండెంట్ కన్జంప్షన్" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధక వ్యాసానికి పిహెచ్‌డి పట్టా బహూకరించారు.

ప్రసాద్ ప్రతిభావంతుడైన లెక్చరర్. వేణుగోపాల స్వామి కాలేజికి బిఎ, బికాంలలో అన్ని ర్యాంకులు రావడానికి కారకుడతనే నంటారు. అంత శ్రద్ధగా పాఠాలు చెప్తాడట. స్టాటిస్టిక్స్‌కు సంబంధించి ప్రసాద్ వ్రాసిన వ్యాసాలు పలు అంతర్జాతీయ పత్రికలలోనూ ప్రచురిత మైనాయి.

### మళ్లీ జన్మభూమి!

జిల్లాలో రెండవ విడత జన్మభూమి కార్యక్రమం మే 1 తేది నుండి 7 తేదీ వరకు జరుగు తుంది. ఈ సందర్భంగా జిల్లాలో కార్యక్రమాన్ని నడిపే నోడల్ అధికారులు, ఓఎస్‌డిలకు కలెక్టర్ సాంబశివరావు పలు సూచన లిచ్చారు. ప్రతి గ్రామంలో విఎఓ, విడిఓ,

## భరతజాతి విముక్తమౌతుంది

-తిక్కవరపు సుకుమార్‌రెడ్డి

ఇది ద్వితీయ స్వాతంత్ర్య
మహా సంగ్రామం;
మద్యం మహమ్మారి ఉక్కు సంకెళ్ళ
నుంచి-
స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం,
మత్తు నుంచి విముక్తి కోసం,
ఆంధ్రావని పడుతున్న ఆరాటం-
ఇది ప్రపంచ చరిత్రకెక్కిన పోరాటం.

అనాడు-
ఆంగ్లదొరలపై భారతీయుల పోరు,
నేడు -
ఆంధ్ర దొరలపై ఆంధ్రుల పోరు;

ఇది - ఆంధ్ర ప్రభువులు సిగ్గు
విడిచిన క్రమం,
ఇది - కసాయి మూకల కరాళ
చరిత్ర పునరావృతమైన క్రమం;

కోతులన్నిటి
మూతులొకటేనన్నట్లు-
నీతిలేని ఈ నేతల బుద్ధులొకటే;
ఈ నేతలు కోసేవి గాంధీ నీతుల
కోతలు;
బ్రాందీ అమ్మిస్తామనే ఈ నేతలు-
నిజానికి కల్లుదాగిన కోతులు;

ఈ కోతుల మూకలపై
తెలుగునాట పునరావృతమై
రగులుతున్న ఈ అగ్గి-
దహిస్తుంది కార్చిచ్చై దేశం
యావత్తును;
రేగుతుంది రేపు ఢిల్లీ నల్ల దొరలపై
భరతజాతి పోరు-
అది మహోజ్వల మద్యవ్యతిరేక
ప్రభంజనంగా మారు;
మద్య రక్కసి కబంధహస్తాల్నుంచి
తుదకు భరతావని విముక్తమై తీరు-
నిఖిల జగతి నివాళులందుకుని తీరు!

విఎస్ఎంలలో ఎవరినో ఒకరిని హ్యాబిటేషన్ ఆఫీసర్‌గా నియమిస్తారట. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్ పర్సన్. జన్మభూమి ఈసారి కార్యక్రమంలో పాల్గొనే యువతకు సిఎంఇవై పథకాల మంజూరులో ప్రాధాన్యత ఇస్తారట. జన్మభూమిలో వృద్ధులు, భిక్షగాళ్లు, వికలాంగులకు, వితంతువులకు ఫించన్లు మంజూరు చేస్తారట.

### జిల్లాలో 18,405 ఆపరేషన్లు!

జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా చేపట్టినా, పూర్తిస్థాయి ఫలితాలు సాధించ లేకపోయారు. ఈ ప్రత్యేక ఉద్యమం ద్వారా 25 వేల మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని శ్రమించిన అధికార గణం 18,405 ఆపరేషన్లు మాత్రమే చేయగలిగింది. ఆపరేషన్లు చేయించు కొన్నవారికి ప్రోత్సహంగా 20 తేది కస్తూరిబా కళాక్షేత్రంలో బంపర్ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ డ్రాలో అందుకూరు పేట గ్రామానికి చెందిన షేక్ కరీమున్నీసాకు లక్షరూపాయల మొదటి బహుమతి లభించింది. ఈ బహుమతి మొత్తాన్ని హైదరాబాద్‌లో ఉంటున్న నెల్లూరు హృద్రోగ నిపుణుడు డాక్టర్ బి. భాస్కర రావు విరాళంగా ఇచ్చారు. ద్వితీయ, తృతీయ బహుమతులను తుమ్మలపెంటకు చెందిన వెంకట రమణయ్య, అనికేపల్లికి చెందిన అల్లం మరియమ్మలు పొందారు. ఈ రెండు బహుమతులను పంటేరు వేణుగోపాల రెడ్డి, సిపిఐ మండలాధ్యక్షుడు పముజుల దశరథ రామయ్య సమకూర్చారు.

### మాదిగ కులస్తులకు అన్యాయం జరుగుతూంది

ఉద్యోగాలు, విద్యావకాశాల విషయంలో తమకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రంలోని మాదిగ కులస్తులను చైతన్యం చేస్తూ మందా కృష్ణ మాదిగ ప్రచారం నిర్వహిస్తున్నారు. 20 తేది నెల్లూరు వచ్చిన కృష్ణ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌సి రిజర్వేషన్ల వల్ల ఈ విభాగంలోని మరొక కులం మాత్రమే లాభం పొందు తున్నారని; ఎమ్పీలు, ఎమ్మెల్యేలు ఆ వర్గం వారే ఎన్నికవు తున్నారని; పేరుకు 360 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి సంక్షేమానికి విడుదల చేసినా ఒక్క పైసా మాదిగలకు ఖర్చు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి రిజర్వేషన్లను ఎ, బి, సి, డి వర్గాలుగా విభజించాలన్న డిమాండ్‌తో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపితంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు కృష్ణ చెప్పారు.

## సినిమా

9వ పేజీ కొరవ

తిలక్ రాజ్ ఫిలిమ్స్ "పాత సామానులు కొంటాం". శ్రీ గాయత్రి చిత్ర "మనుషుల్లో దేవుడు". ఈతరం ఫిలిమ్స్ "గవర్నమెంట్ అల్లుడు". శ్రీ వెంకటకృష్ణా ఫిలిమ్స్ "ఈ పెళ్లికి అందరూ ఆహ్వానితులే", శ్రీ లక్ష్మి ఇంటర్నేషనల్ "కమాండర్ సూర్య", అశ్వని ఆర్ట్‌మూవీస్ "చిలుక ప్రశ్న". ఎం.వై.ఎం. ఫిలిమ్స్ "చార్మినార్". ప్రియా ఆర్ట్ ప్రొడక్షన్స్ "అడవిలో అక్క". శ్రీ గాయత్రి మూవీస్ "అన్నరో అన్న". శ్రీ జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్ "ఆవిడా! మా అవిడే". టి.వి.ఎస్. ఆర్ట్ క్రియేషన్స్ "ఆమె నేను మావారు". శ్రీ సాయి కృపాలయా "విప్లవజ్యోతి" సిద్ధార్థ ఫిలిమ్స్ "వసంతం". శ్రీగాయత్రి కళాచిత్ర "వివాహబంధం", 2010 ప్రొడక్షన్స్ "సెకండ్ హాండ్". ఎల్.వి. పిక్చర్స్ "పోలీస్‌గారి పెళ్లాం". సాయి దీవెన ఫిలిమ్స్ "ఇల్లరికం". సాయిలక్ష్మి మూవీస్ "రౌడీ ప్రేమికుడు". ఆర్.కె.ఫిలిమ్ కార్పొరేషన్ "థ్రిల్లర్ కిల్లర్", రామాలయం మూవీలాండ్ "గూండా దర్బార్", వెంకటేశ్వరాలయం "తిలోత్తమ". అరుణ్ ఆర్ట్స్ "కామజన్మం". బి.కె. ఫిలిమ్స్ "పులిగోరు" బి.ఎస్.కె. కంబైన్స్ "అఖిలాంధ్ర భార్యల సంఘం". సరస్వతి ఫిలిమ్స్ డివిజన్ "ఇండియన్ ఇండిపెండెన్స్ డే". ఈశ్వర సాయి మూవీస్ "స్పీడ్ పోలీస్". అరుణోదయ ఆర్ట్ ప్రొడక్షన్స్ "దేవదాస్" రిథమ్ ఫిలిమ్స్ "నిన్నే ప్రేమిస్తా". సాయిలక్ష్మి మూవీ మేకర్స్ "చిరుతపులి". కె.టి.కె. ఫిలిమ్స్ 'లవ్ అటాక్". ఫిలిమ్ క్రాఫ్ట్స్ "ప్రేమాగ్ని". వి.వి. క్రియేషన్స్ "అరవింద్". శ్రీలతా పిక్చర్స్ "క్రిమినల్ స్టోరీ". రామాలయం సినిమా "కామసూత్ర". గణేష్ సాయి ప్రొడక్షన్స్ "కిలాడి అల్లుడు". శ్రీ వెంకటసాయి మూవీ కార్పొరేషన్ "మిస్టర్ గిరీశం". రామాలయం సినిమా "రామయ్యా తండ్రి".

### "పట్టుకోండి చూద్దాం"

ప్రేక్షకులకు ఎలాంటి కథ నచ్చుతుందో ఇప్పుడు ఎవ్వరూ చెప్పలేక పోతున్నారు. అంచేత, ఏదో ఒక కథ తీసుకొని సినిమాను మొదలెడ్తాం. నడి ఉంటే హిట్ అవుతుంది, లేకుంటే మునుగుతాము అన్న నిర్ణయానికి వచ్చేస్తున్నారు. దర్శక, నిర్మాతలు. అలాంటి చిత్రమే శివ నాగేశ్వరరావు దర్శకత్వం వహించే "పట్టుకోండి చూద్దాం". సురేష్, సంఘవి, జయసుధ, సుధాకర్, గిరిబాబు, బ్రహ్మానందం, భరణి, బాబూమోహన్, చలపతిరావు, రాళ్ళపల్లి, మల్లికార్జునరావు, గౌతంరాజు, వై. విజయ, పద్మ పాత్రధారులు. కథ: జనార్ధన మహర్షి. మాటలు: కొమ్మూరి మాధవరెడ్డి. సంగీతం: వీణాపాణి.

IIIవ అడిషనల్ డిస్ట్రిక్ట్ మునిసిఫ్ కోర్టు, నెల్లూరు

I.A. No. 65/95
O.S. No. 9/91

శింగిరి వెంకట సుబ్బయ్య ... పిటిషనరు

Vs.

1. చల్లా అంకయ్య, వగైరాలు ... రెస్పాండెంట్లు

To: (3) చల్లా రమణయ్య. (7) కప్పిర రమణయ్య. (10) చెన్నూరు శేషయ్య. (13) చలంచర్ల చెంచయ్య. (25) డబ్బుగుంట పెద సుబ్బయ్య. (37) పాశం రమణయ్య. (41) బండి చెంచుపోలులు. (45) షేకు మస్తాన్ సాహెబు. (46) గుమ్మా చిన నరసయ్య. (47) గుమ్మడి నాగమ్మ. (48) కప్పిర చిన రమణయ్య. (49) కప్పిర వెంకట శేషమ్మ. (52) పచ్చబొట్ల వెంకట సుబ్బయ్య. (53) పచ్చబొట్ల వెంకయ్య. (54) గుమ్మడి శేషయ్య. (55) బెల్లంకొండ సరోజనమ్మ. (56) గుంజి గురవమ్మ. (61) కె. సుబ్బరాజు. (63) అగ్నిహోత్రం శేషయ్య. (64) గుమ్మడి పరంధామయ్య. (66) ఎ. వెంకటేశ్వర్లు, (67) ఎ. రమణయ్య; సాకిన్ కాకుటూరు గ్రామం.

**నోటీసు**

పై నంబరున పిటిషనరు దావా షెడ్యూలు దాఖలా ఆస్తిని పంపకం చేయు నిమిత్తం కమీషనరును నియమించమని కోరి పిటిషన దాఖలు చేసి యున్నందున మీరు గల ఆక్షేపణలను 29.4.97 తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపు కోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.

ఎస్.వి. శర్మ
Advocate for Petitioner, Nellore

## జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

నవ్వాపోలు ప్రారంభించిన నాదారతన సత్రా చూపించను మద్రాస్ నుంచి రాడీలను దించాడట. పాపుల ప్రారంభం కాకమునుపే ఒకరిపై మరొకరు యుద్ధం ప్రకటించు కున్నారు వీరు; రేపు వ్యాపారం ప్రారంభమైన తర్వాత సూళ్ళూరుపేటను కురుక్షేత్రం చేస్తారేమో చూడాలి.

### పసల పెంచలయ్య నిర్దోషి!

మాజీ మంత్రి పసల పెంచలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై. హర్షవర్ధనరెడ్డిపై ఆర్టీసి అధికారులు పెట్టిన కేసులను కొట్టివేస్తూ సూళ్ళూరుపేట మేజిస్ట్రేటు కె. గురప్ప నాయుడు తీర్పు చెప్పారు. 95 మే నెలలో ఈ ఇద్దరు నాయకులు సూళ్ళూరుపేటలో కొత్తగా నిర్మించిన ఆర్టీసి బస్టాండ్‌ను బలవంతంగా ప్రారంభించినట్లు గూడూరు డిపో మేనేజర్ ఆర్. చంద్రశేఖర్ కేసు పెట్టారు.

### వెంకటగిరి దేశంలో అలకలు - కలతలు

వెంకటగిరి మార్కెటు కమిటి అధ్యక్షుడిగా మాజీ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు సిసి నాయుడు 17 తేది పదవీ బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటిలో డైరక్టర్లుగా నియమితులైన 9 మందిలో ఆరు మంది ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. సిసి నాయుడు నియామకం పట్ల నిరసన తెలియజేస్తూ వారు దీన్ని బహిష్కరించారు. వెంకటగిరి రాజా పరోక్షంగా ఈ వర్గానికి మద్దతిస్తున్నారట. వాస్తవంగా సిసి నాయుడు ఈ పదవికి అర్హుడు. ఎప్పటి నుంచో పార్టిని అంటిపెట్టుకొని పని చేస్తున్నాడు. తనకు నాయుడు ఎక్కడ కంటకంగా తయారవుతాడోనని 'పెద్దరాజా వారు' అతడ్ని అణగ ద్రొక్కే ప్రయత్నం చేస్తున్నారు. పెద్దవారికి ఈ చిన్న పనులు తగవేమో?

### పొలాలను ముంచేస్తున్న చెరువు నీళ్లు!

చెరువు నీళ్లలో తమ పొలాల ఎప్పుడూ మునిగి వుంటుండడంతో వ్యవసాయం చేయలేక పోతున్నామని పొట్టిపాళెం, కొండ్లపూడి గ్రామ రైతులు వాపోతున్నారు. పొట్టిపాళెంలోని ఈ చెరువుకు వర్షం వస్తే నిండి పోతుంది. చెరువుకు తూములు లేకపోవడంతో నీళ్లు ఏ ప్రక్కకూ వెళ్లవు. చెరువు ప్రక్కనే దరిదాపు 200 ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకొంటున్న పొట్టిపాళెం, కొండ్లపూడి గ్రామ రైతులు దివిపల్ల పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ చెరువు నుంచి నెల్లూరు చెరువు కాలువకు కలిపే పనికి కొండర్లు పిలిచి పని మొదలిట్టారు. కాని ఎందుపల్లో పని ప్రస్తుతం నిలిచిపోయి ఉంది. శ్రమదానం ద్వారానైనా ఈ పనిచేసుకుంటామని, ప్రభుత్వం తనవంతు సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### గూడూరు సిండికేట్ బ్యాంకుపై ఫిర్యాదు

గూడూరు సిండికేట్ బ్యాంక్‌లోని సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఫిర్యాదు లొస్తున్నాయి. దీనికి బ్యాంకులోని అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజరే కారణమట. డిడిలు కట్టను వచ్చిన వారికి ఇతర బ్యాంకులకు వెళ్లమని చెప్పి, డిపాజిట్లు కట్టివారివి మాత్రం స్వీకరిస్తున్నారట. పిల్లందికి తాపీగా చొక్కాలు పలగకుండా పనిచేయమని పలహా ఇస్తున్నారట. ఇటువంటి మేనేజర్లు అన్నిచోట్ల ఉంటే బ్యాంకులు దివాళా తీయడం ఖాయం.

### నెల్లూరుకు వివేక రథం!

మే 2 తేది వివేకానంద రథం నెల్లూరు వస్తున్నది. స్వామి వివేకానంద వాలుగేళ్లు విదేశాలలో పర్యటించి 1897 జనవరి 26 తేది తమిళనాడులోని పాంబన్‌కు వచ్చిన చారిత్రాత్మక ఘట్టం జరిగి నూరేళ్లు పండిన సందర్భంగా దేశమంతా ప్రత్యేక రథయాత్ర నిర్వహిస్తున్నారు. రథాన్ని నెల్లూరులో రామకృష్ణ సేవాసమితి స్వాగతిస్తుంది. ఈ సందర్భంగా జరిగే సభలో మంత్రి పరసా రత్నం, ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, పివి ప్రసన్న రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, జిల్లా కలక్టర్ సాంబశివరావు, ఎస్పీ పూర్ణచంద్ర రావు పాల్గొంటారని నిర్వాహకులు ఎన్‌వి నరసింహా రావు తెలియజేస్తున్నారు.

### వేనాటి మునిరెడ్డి ఎన్నిక సక్రమమే!

సూళ్ళూరుపేట మండలం పోలిరెడ్డి పాళెం సొసైటి ఎన్నికల్లో గెలిచిన వేనాటి మునిరెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన కేసును సూళ్ళూరుపేట మేజిస్ట్రేట్ కె. గురప్ప నాయుడు కొట్టివేశారు. ఎన్నికల్లో అవకతవకలు రుజువు కానందున న్యాయమూర్తి ఈ కేసు కొట్టి వేశారు. వేనాటి మునిరెడ్డిపై పోటి చేసి ఓడిపోయిన మునీంద్రరెడ్డి ఈ కేసు దాఖలు చేశారు.

### ప్రజలను వంచిస్తున్న పరసా!

అమలు చేయను వీలుకాని అనేకానేక ప్రజా పథకాల ప్రకటనలు గుప్పించి, సాంకేతిక విద్యాశాఖ మంత్రి పరసారత్నం ప్రజలను వంచిస్తున్నారని, మాజీ మంత్రి పసల పెంచలయ్య ఆరోపించారు. 19 తేది ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేఖరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలో 10 వేల యూనిట్ల పాడి పశువులు ఏర్పాటు చేసి పాలవెల్లువతో ముంచెత్తు తానన్న హామీ విషయమై నిలదీశారాయన. తెలుగు గంగ సప్లై ఛానల్ పనులకు 20 కోట్లు మంజూరైనట్లు మంత్రి పచ్చి అబద్ధాలు చెప్పారని; మాయమాటలతో మంత్రి ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరన్నారు. సమావేశంలో వాకాటి నారాయణరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈతకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకొన్నాడు

వెంకటగిరి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదివే విద్యార్థి పి. వెంకటరత్నం (11) ఈతకు వెళ్లి ప్రాణాలు పోగొట్టు కున్నాడు. 15 తేది చెవిరెడ్డి పల్లి చెరువు వద్ద జరిగింది దుర్ఘటన. ఆ విద్యార్థి స్వగ్రామం రక్కిలి మండలం మోపూరు. వెంకటగిరి హాస్టల్‌లో ఉంది చదువు కొంటున్నాడట. చెవిరెడ్డిపల్లి చెరువు వద్ద ఇటుకల తయారీ కోసం గోతులు తీసి వుంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువై పోయాయి.


నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్' తో నాణ్యతకి సంబంధించిన I.S.I చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాత్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ -జపాన్‌వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. ధీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్‌వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.